# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి : 13  సంచిక : 110  బుధవారం, ఆగష్టు 13, 2025,   పేజీలు - 8  వెల : 3/-







## ఏపీలో పరిశ్రమ ఏర్పాటు

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం



**న్యూ ఢిల్లీ :** దేశంలో సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహిం చేందుకు కేంద్ర కేబినెట్ ఒక కీలక ముందడుగు వేసింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలలో నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల కోసం మొత్తం రూ.4,594 కోట్ల పెట్టుబడిని కేటాయించింది. కేంద్ర సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, ఈ కొత్త ప్రాజెక్టులు భారతదేశ సాంకేతిక సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా డిజిటల్ ఇండియా లక్ష్యాలను బలోపేతం చేస్తాయని తెలిపారు. ఆధునిక ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటుతో ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, రక్షణ రంగాల్లో విదేశీ ఆధారాన్ని తగ్గించవచ్చని ఆయన చెప్పారు.కేబినెట్ సమావేశంలో సెమీకండక్టర్ ప్రాజెక్టులపాటు మరికొన్ని ప్రధాన మౌలిక సదుపాయాల నిర్ణయాలు కూడా తీసుకున్నారు. వాటిలో ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లోని లక్నో మెట్రో ఫేజ్-1బికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రూ.5,801 కోట్ల వ్యయంతో 11.65 కిలోమీటర్ల మెట్రో మార్గం నిర్మాణం చేపట్టనున్నారు. ఇది నగర ట్రాఫిక్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుంది.అదే విధంగా, అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగావాట్ల టాటో-%××% హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు ఆమోదం లభించింది. రూ.8,146 కోట్ల వ్యయంతో నిర్మించబడే ఈ ప్రాజెక్టును 72 నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇది క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది.

## భారీ ఎన్‌కౌంటర్

# మావోయిస్టులు హతం



**ఛత్తీస్‌గఢ్:** బీజాపూర్ జిల్లా అడవులు మరోసారి దద్దరిల్లాయి. (మంగళవారం) గంగలూర్ పోలీస్ స్టేషన్పరిధి బోడ్లా పుస్నార్ అడవుల్లోభారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు, మావోయిస్టులమధ్య పెద్దఎత్తున ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి.ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతిచెందినట్లు సమాచారం. మావోల కాల్పుల్లో ఇద్దరు సైనికులకు సైతం తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో వారిని వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే, మావోలు ఎంతమంది మృతిచెందారు, మృతుల్లో ఎవరెవరు ఉన్నారనే విషయాలపై ఇంకా స్పష్టత రాలేదు.

## ఆ ఖైదీలను విడుదల చేయాలి

# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**ఢిల్లీ, ఆగస్టు 12 :** శిక్షాకాలం పూర్తి చేసిన ఖైదీల విడుదలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. శిక్షా కాలం పూర్తి చేసిన ఖైదీలను వెంటనే విడుదల చేయాలని న్యాయస్థానం సూచించింది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల హోమ్ శాఖ సెక్రటరీలకు కూడా కీలక ఆదేశాలు జారీ చేసింది. తమ పరిధిలో శిక్షా కాలాన్ని పూర్తి చేసిన తర్వాత కూడా జైల్లో ఖైదీలు కొనసాగుతున్నారా? అనే విషయాన్ని వెంటనే పరిశీలించాలని ఆదేశించింది సుప్రీంకోర్టు. అలాంటి ఖైదీలు ఇతర కేసుల్లో అవసరం లేకపోతే వారిని తక్షణమే విడుదల చేయాలని సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక ఆదేశాలు ఇచ్చింది. శిక్షా కాలాన్ని(రివార్డు లేకపోయినా) పూర్తి చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. తమ ఆదేశాన్ని జాతీయ న్యాయ సేవా ప్రాధికార సభ్య కార్యదర్శికి పంపాలని, అక్కడి నుంచి రాష్ట్రాల్లోని జిల్లా న్యాయ సేవా సంస్థలకు పంపించాల్సిందిగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

# రాష్ట్రంలోని ఆ 13 పార్టీల గుర్తింపు రద్దు




**న్యూ ఢిల్లీ :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ముందు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలోని పలు పార్టీలకు భారీ షాకిచ్చింది. ఒకటి, రెండు కాదు ఏకంగా 13 పార్టీల గుర్తింపు రద్దు చేసింది. ఈమేరకు కేంద్రం ఎన్నికల సంఘం ఒక ప్రకట న విడుదల చేసింది. 13 పార్టీల గుర్తింపు రద్దు గురించి తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డికి సమాచారం అందించింది. 2వ జాబితాలో 476 పార్టీల పేర్లను ప్రకటిస్తూ.. వాటి గుర్తింపు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. కేంద్రం ఎన్నికల సంఘం గుర్తింపు రద్దు చేసిన పార్టీల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 44 పార్టీలున్నాయి. ఇక తెలంగాణ విషయానికి వస్తే మొదటి జాబితాలో 13, రెండో లిస్ట్‌లో 9 మొత్తం 22 పార్టీలున్నా యి.తెలంగాణలో మొదటి జాబితాలో రద్దు చేసిన పార్టీల జాబితాలో తెలంగాణ లోక్‌సత్తా పార్టీ, యువ పార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ, యువ తెలంగాణ పార్టీ, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్, బహుజన సమాజ్‌పార్టీ (అంబేడ్కర్-పులే), జాతీయ మహిళా పార్టీ, రాజ్యం పార్టీ, జాగో పార్టీ, ఇండియన్ మైనార్టీస్ పొలిటికల్ పార్టీ, తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ, తెలంగాణ ప్రజా సమితి( కిశోర్‌రావు, కిషన్), తెలంగాణ మైనార్టీస్ ఓబీసీ రాజ్యం, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ తదితర పార్టీలున్నాయి. వీటన్నింటి గుర్తింపు రద్దు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది.

## ఓయూ పీహెచ్‌డీ కోర్స్ వర్క్ పరీక్షా ఫలితాల విడుదల



**ఉస్మానియా యూనివర్సిటీ :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీహెచ్‌డీ కోర్స్ వర్క్ / ప్రీ పీహెచ్‌డీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ఫ్యాకల్టీల పరిధి లోని పలు విభాగాల పీహెచ్‌డీ కోర్స్ వర్క్ పరీక్షాఫలితాలనువిడుదలచేసినట్లు చెప్పారు.

# ఎన్నికల సంఘం

## తనపని తాను సరిగా చేయడం లేదు : రాహుల్‌గాంధీ



**న్యూ ఢిల్లీ :** కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు.దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై గతంలో తమ దగ్గర రుజువులు లేవని, ఇప్పుడు రుజువులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే సమస్యే లేదని వ్యాఖ్యానించారు.

## బీసీ గర్జన సభను మరోసారి

# వాయిదా వేసిన బీఆర్ఎస్



**హైదరాబాద్, ఆగస్ట్ 12:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కథన భేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కథన భేరి సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ కథనభేరి సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు.అసలు అయితే ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కథన భేరి సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తొలుత నిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది.

# బండి సంజయ్‌కు

# కేటీఆర్ లీగల్ నోటీసులు



**హైదరాబాద్, ఆగస్టు 12 :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (మంగళవారం) లీగల్ నోటీసులుపంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమై నవని, అవి తన ప్రతిష్ఠను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల(ఆగస్టు) 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరఫు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్ఠను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు మాజీ మంత్రి కేటీఆర్.కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలు ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోపాటు ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే కేంద్రమంత్రి పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లైంట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకూ ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపై అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీసులో కేటీఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు.బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీసులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబసభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీసులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణలతో కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని కేటీఆర్ న్యాయవాదులు పేర్కొన్నారు.

# హైడ్రా మార్షల్స్ జీతాల్లో కోతలు

## ఒక్కొక్కరికి రూ.7 వేలు తగ్గిస్తూ ఉత్తర్వులు



**హైదరాబాద్:** హైడ్రాలో పని చేస్తున్న మాజీ సైనికుల జీతాల్లో రాష్ట్ర ప్రభుత్వం కోత పెట్టింది. సగటున ఒక్కొక్కరికి రూ.7 వేలు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో వారంతా వాపోయారు. ఈ నేపథ్యంలో సోమవారం నెక్లెస్‌రోడ్డులో వారంతా సమావేశమై, జీతాల తగ్గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ మార్షల్స్‌ను తన కార్యాలయా నికి పిలిపించుకుని మాట్లాడారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి దిల్లీలో ఉన్నారని, తిరిగి రాగానే మాట్లాడుతానని హామీ ఇచ్చారు.మాజీ సైనికులు ఏం చేస్తారు : జీహెచ్‌ఎంసీలో భాగమైన ఈవీడీఎం విభాగం 93 మంది మాజీ సైనికులను హైడ్రా విధుల్లో చేర్చుకుంది. భారీ వర్షాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వీరు సేవలందిస్తారు. వారిని విధుల్లో చేర్చుకునే ముందు నెలకు రూ.29,250 జీతాన్ని చెల్లిస్తామని చెప్పారు. ఇప్పుడు ఆ మొత్తంలో నుంచి రూ.7000 తగ్గిస్తామంటు ండటంతో పాత జీతాన్ని కొనసాగించకపోతే విధులను బహిష్కరిస్తామని మార్షల్స్? తెలిపారు 93 మంది మాజీ సైనికులను మార్షల్స్‌అందులో ఉద్యోగ విరమణ పొందిన 93 మంది మాజీ సైనికులకు మార్షల్స్‌గా తీసుకున్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత సమయంలోనూ, చెరువుల పరిరక్షణ కోసం ఉదయం, సాయంత్రం, రాత్రివేళ పహారా కాసేలా విధులు కేటాయించింది. ఇందుకు గానూ నెలకు దాదాపు 30 వేల వేతనంగా నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తాజాగా ఆగస్టు 5న ఆ జీవోను సవరిస్తూ వేతనాల్లో కోత పెట్టింది. దీనిపై మండిపడ్డ హైడ్రా మార్షల్స్ వేతనాలు తగ్గించడంపై ఆందోళనకు దిగారు. ప్రజావాణి సహా కంట్రోల్ రూమ్, క్షేత్రస్థాయిలో విధులు బహిష్కరించారు. కూల్చివేతలు, వర్షాల సమయంలో నిర్ణీత సమయం కంటే ఎక్కువగా సమయం పని చేస్తున్నప్పటికీ వేతనాలు తగ్గించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది అధికారులు తమ పెన్షన్ విధానాన్ని ఎత్తిచూపుతూ మాట్లాడటంపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గ్రామీణ ప్రాంతాల్లో వ్యర్థాల శుద్ధి కర్మాగారాల ఏర్పాటుకు

# ప్రభుత్వం శ్రీకారం




**నెల్లూరు:** సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ ప్రభుత్వం అభివృద్ధి బాటలో పరుగులు పెడుతుంది. ఈ మేరకు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వ్యర్థాల నిలు వలపై దృష్టి సారించింది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యర్థాల శుద్ధి కర్మాగారాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించింది.ఈ మేరకు ప్రతి గ్రామంలో ఫేకల్ స్లజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. 77 ప్లాంట్ల నిర్మాణానికి రూ.115.5 కోట్ల మంజూరు చేస్తూ.. ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ప్లాంట్ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించి ంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యం మరింత మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వం చెబుతుంది. కాగా, ప్లాంట్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగకు ండా.. నిర్మాణాలు చేపట్టాలని సూచిస్తుంది. నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అం దుబాటులోకి తీసుకురావాలని పేర్కొంది. టెండర్ల విషయంలో కూడా ఎలాంటి అవనీతి జరగకుండా.. గుర్తింపు ఉన్న కంపెనీలకు టెండర్లు కేటాయించాలని తెలుపుతుంది. నిర్మాణ సమయంలో ఎమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమన్వయంతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం సూచిస్తుంది.

# భారీ వర్ష సూచన

## అలర్ట్ అయిన అధికారులు

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది.భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తూ.. చర్యలు చేపడుతుంది. హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది.

# యూరియా కోసం రైతుల ధర్నా

**- రహదారి పై నిరసన..భారీగా ట్రాఫిక్ జామ్**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని శ్రీ నటరాజ్ ట్రేడర్స్ ఫర్టిలైజర్ షాప్ ముందు రైతుల ధర్నా నిర్వహించారు. యూరియా కోసం తూప్రాన్ పట్టణ ప్రధాన రహదారిపై రైతులు ధర్నా చేపట్టగా భారీగా ట్రాఫిక్ జామ్ ఎర్పడింది.విషయం తెలుసుకున్న పోలీసులు సర్దు చెప్పే ప్రయత్నంలో రైతులకు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యూరియాను రైతులకు సక్రమంగా ఇవ్వకుండా అడ్డదారుల్లో ఎక్కువ రేటుకు బయట వారికి అమ్ముకుంటున్నారని ఆరోపించారు.సక్రమంగా యూరియా సరఫరా చేయాలని కోరుతున్న రైతులు డిమాండ్ చేస్తున్నారు.వెంటనే ప్రభుత్వం




స్పందించి రైతులకు సరిపడ యూరియా అందించాలని లేని యెడల ప్రభుత్వం కి వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నామని




హెచ్చరించారు. అక్రమ యూరియా రవాణా కాకుండా అరికడత ˇమన్న,పోలీసులు,అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసిన రైతులు

# పింఛన్లు పెంచుతావా రాజీనామా చేస్తావా ముఖ్యమంత్రికి మందకృష్ణ సవాల్

**- మేడ్చల్ ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు పరశురామ్**

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు మరియు చేయూత పించినిదారుల సన్నా క సదస్సకు ఘట్కేసర్ లో మండలంలో బ్రూక్ బాండ్ స్కూల్ గ్రౌండ్లో లో 13- 8 - 2025 నాడు సాయంత్రం మూడు గంటలకు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ గారు విచ్చేస్తున్న సందర్భంగా సదస్సును విజయవంతంగా మేడ్చల్ మండల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతము చేయగలరు మీ జిల్లా ఇన్చార్జ్ తిప్పారం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ వికలాంగులకు రూపాయలు 6000 వృద్ధులు వితంతువులకు



మరియు చేయూత పింఛనుదారులకు 4000 రూపాయలు పెంచాలని జరుగుతున్న సదస్సును విజయవంతము చేయడానికి మేడ్చల్ మండల పరిధిలోని పింఛనిదారులు పించిని కోసము దరఖాస్తు చేసుకున్న ఘట్కేసర్ మండలానికి తరలి రావలెను అని పిలుపునిచ్చారు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎంఎస్పి అధ్యక్షుడు కేశపాగ రామచందర్ మాదిగ మేడ్చల్ మండల ఇన్చార్జి డబిల్ పురం పరశురాం మాదిగ కోయించార్జ్ జీడిపల్లి శివకుమార్ జిల్లా ఎం ఎస్ పి స్ వైస్ ప్రెసిడెంట్ ఎర్రవల్లి బాల నరసింహ మాదిగ మరియు గడ్డం రాజ్ కుమార్ మాదిగ ఎర్ర బాలకృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఐక్యతతోనే హక్కుల సాధన

**- అన్ని సంఘాలతో కలిసి నడిస్తేనే న్యాయం:నీలం మధు ముదిరాజ్**
**- మన డిమాండ్ల సాధనకు రాజకీయ జెఏసి**
**- మేధావులు, మన సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం**
**- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం**
**- ముదిరాజ్ ల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది..**
**- బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చేలా ముఖ్యమంత్రి రేవంత్ ను ఒప్పిద్దాం**
**- నీలం మధు ముదిరాజ్ ఆవిర్భావ సభ గ్రాండ్ సక్సెస్.**
**- రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా వచ్చిన ముదిరాజులు**
**- టిఎమ్ యం పి ఎస్ లోగో ఆవిష్కరించిన నీలం మధు**
**- ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**
**- 25 మంది పీహెచ్డ్ స్కాలర్స్ కి ఘన సత్కారం**

**హైదరాబాద్ ,మేడ్చల్, పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** అన్ని ముదిరాజ్ సంఘాలు ఐక్యతతో ముందుకు సాగితేనే మన జాతి హక్కులు సాధించుకోవడం సాధ్యపడుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ మేడ్చల్ పరిధిలోని కండ్లకోయ నిమ్మల కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి టిఎమ్ యం పి ఎస్ఆవిర్భావ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముదిరాజ్ హక్కుల కోసం పోరాడిన మహానేత స్వర్గీయ ఎర్ర సత్యం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముదిరాజ్ సమాజానికి చెందిన పిఎచ్ డి పూర్తి చేసిన 25 మంది స్కాలర్స్ ను సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా టిఎంపిఎస్ ను ఏర్పాటును తను స్వాగతిస్తున్నానని ఈ సంస్థకు తన సంపూర్ణ మద్దతు అందిస్తానని స్పష్టం చేశారు. మన ముదిరాజ్ జాతి మనుగడ కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి ఉద్యమించేలా టీఎంపీఎస్






చొరవ తీసుకోవాలని సూచించారు. ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే మన హక్కులని సాధించుకోవచ్చన్నారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మన జాతి మేధావులతో పాటు అన్ని సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్



సమావేశం నిర్వహించుకుని అందరి సలహాలు సూచనలతో ముందుకు సాగుదామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మన ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుంచి బీసీల ఎలోకి మార్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణను పాలించిన గత ముఖ్యమంత్రి ఎన్నడు మన ముదిరాజుల అభ్యున్నతి కోసం మన హక్కుల కోసం ఏనాడు మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని విజ్ఞప్తి చేశారు. గీత కార్మికులలో 50 ఏళ్లు దాటిన వారికి ఇస్తున్న పెన్షన్ మాదిరిగానే మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎమ్ యం పి ఎస్ రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గం,వివిధ జిల్లాల మత్స్యశాఖ అధ్యక్షులు,రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వేలాది ముదిరాజులు, పాల్గొన్నారు

# సీఎస్ఈలో డాక్టర్ వై.శ్రావణిదేవికి పీహెచ్ డీ



**పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగం పరిశోధక విద్యార్థిని యర్రారపు శ్రావణిదేవి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డేటా ఆగ్మెంటేషన్, ట్రాన్స్ఫర్ లెర్నింగ్ టెక్నిక్ లను ఉపయోగించి రెటీనా ఇమేజ్ సింథసిస్, వర్గీకరణ'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె పరిశోధన వైద్య చిత్ర విశ్లేషణ రంగానికి, ముఖ్యంగా నేత్ర వైద్యంలో గణనీయమైన సహకారాన్ని అందిస్తోంది.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ఫణికుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ శ్రావణిదేవి ఒక వినూత్నమైన, లోతైన అభ్యాస చట్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పరిమిత డేటాసెట్లు, అసమతుల్య తరగతి పంపిణీలు, అధిక-డైమెన్షనల్ ఇమేజ్ ఫీచర్లు వంటి ఆటోమేటెడ్ రెటీనా వ్యాధి నిర్ధారణలో కీలక సవాళ్లను పరిష్కరించినట్టు తెలియజేశారు.ఆమె అధ్యయనం లను కలిపి అధిక నాణ్యత సింథటిక్ రెటీనా చిత్రాలను రూపొందించడానికి ద్వంద్వ నమూనా డేటా ఆగ్మెంటేషన్ వ్యూహాన్ని ప్రవేశపెట్టడమే గాక, వర్గీకరణ నమూనాల పనితీరును గణనీయంగా మెరుగుపరచిందన్నారు. బదిలీ అభ్యాస నమూనాలను ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల నుంచి వాస్తవ ప్రపంచ క్లినికల్ డేటాసెట్లను ఉపయోగించి శిక్షణ పొందడమే గాక, ధృవీకరించినట్టు తెలిపారు. వినియోగదారు స్నేహపూర్వక స్ట్రీమ్ లిట్ ఆధారిత వెబ్ ఇంటర్ ఫేస్ కూడా అభివృద్ధి చేసి, ఇది వైద్యులు వినియోగించే సమయంలో సంభాషించడానికి కూడా వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ అధ్యయనం డయాబెటిక్ రెటినోపతి, గ్లాకోమా వంటి వ్యాధులకు రోగ నిర్ధారణ ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడంలో సింథటిక్ డేటా యొక్క సామర్థ్యాన్ని ప్రదర్శించడమే గాక, క్లినికల్ స్కేలబిలిటీ, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులతో ఏకీకరణ, నైతిక కృత్రిమ మేధస్సు (ఏఐ) అప్లికేషన్లకు కూడా మార్గం సుగమం చేస్తుందని వివరించారు. గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ శ్రావణిదేవిని ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిండుకుండలా మారిన చెక్ డ్యాములు



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిన్నారం మున్సిపాలిటీలోని జిన్నారం జంగంపేట ప్రధాన రహదారి పక్కన గల చెక్ డాం పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద ఎత్తున వరద నీరు చెక్ డామ్ లలో చేరడంతో చెక్ డ్యామ్ లు నిండుకుండలా మారాయి. దీంతో ఈ ఏడు పంటలు బాగా పండుతాయని స్థానిక రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులో మరియు వాగులు వంకలు, చెక్ డ్యాములు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని జలకలను సంతరించుకున్నాయి.

# కాజీపల్లిలో బోనాల పండుగకు ఆహ్వానం



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లిలో బోనాల పండుగను ఈ నెల 17, 18 తేదీలలో గ్రామస్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గారిని ప్రత్యేక ఆహ్వానం అందజేశారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులురాజేష్,కుమ్మరిసాయన్న,కుమ్మరి శ్యామ్, సూర్య నారాయణ, బండిశ్రీకాంత్ గౌడ్, పాల్గొన్నారు.

# కలెక్టర్కు ఎమ్మెల్యే వినతి



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పాశమైలారం పరిధిలోని కుంటలను కబ్జాల నుండి కాపాడాలని, పటాన్ చెరు మండల పరిధిలోని భానూరు, నందిగామ, క్యాసారం గ్రామపంచాయతీలను సమగ్ర అభివృద్ధి కోసం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్తో ఎమ్మెల్యే భేటీ అయ్యారు.

# ఆస్తి పన్ను వసూలులో పారదర్శకత: బొల్లారం కమిషనర్




**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** అక్రమాలకు తావులేకుండా ఆస్తి పన్ను వసూలు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని బొల్లారం మున్సిపల్ కమిషనర్ కిషన్ తెలిపారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, సోమవారం మున్సిపల్ అధికారులు భువన్ యాప్ సర్వేలో ఆస్తుల వివరాలను ఖచ్చితంగా సేకరించి ఆన్ లైన్ లో నమోదు చేశారు. ఈ ప్రక్రియలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నారం కాలనీలో దొంగల కలకలం: మూడు ఇళ్లల్లో చోరీ యత్నం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం ప్రకృతివనం కాలనీలో దొంగలు రెచ్చిపోయారు. సోమవారం రాత్రి మూడు ఇళ్ల తాళాలు పగులగొట్టి చోరికి ప్రయత్నించారు. రెండు రోజుల క్రితం కూడా ఇదే తరహాలో ఓ ఇంట్లో దొంగతనం జరిగినట్లు సమాచారం. వరుస దొంగతనాలు స్థానికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. పోలీసులు ప్రాథమిక దర్యాప్తులోదొంగలుచోరీకి విఫలయత్నం చేసినట్లు గుర్తించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తస్లీమా కు రివార్డ్ అందజేసి అభినందించిన డిఎస్పి నరేందర్ గౌడ్



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మనోహరబాద్ మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ లో జీరో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ గా తన బాధ్యతను నిర్వహించి అత్యుత్తమ సేవలు అందించిన అస్లీమా కు డిఎస్పి నరేందర్ గౌడ్ మంగళవారం రివార్డ్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల భద్రత, చట్టవ్యవస్థ పరిరక్షణలో క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేసే సిబ్బంది అందరికీ ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ సిఐ రంగ కృష్ణ, రామాయంపేట సిఐ వెంకటరాజుగౌడ్, సిఐ జాన్ రెడ్డి, ఎస్.ఐ శుభాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అత్యంత భారీ వర్షాలు ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ



**హైదరాబాద్:** తెలంగాణలో మరికొద్దిరోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని.. దీని ప్రభావంతో బుధవారం వరకు పశ్చిమ మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశాలున్నాయని.. తర్వాతి 48 గంటల్లో బలపడే అవకాశం ఉందని పేర్కొంది.
ఉత్తర కోస్తాంధ్రను ఆనుకొని ఉన్న తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఈ క్రమంలో తెలంగాణలో మంగళశారం భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నల్గొండ, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం హన్మకొండ, జనగాం, మహబూబాబాద్, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. కొత్తగూడెం, హైదరాబాద్, భూపాలపల్లి, కరీంనగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, పెద్దపల్లి, రంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఈ జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. గురువారం మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వానలు పడుతాయంటూ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, హన్మకొండ, హైదరాబాద్, జనగాం, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడుతాయని.. ఆదిలాబాద్, జగిత్యాల, జయశంకర్, కరీంనగర్, ములుగు, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అలాగే, శుక్ర, శనివారాల్లోనూ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు పడుతాయని చెప్పింది. ఇదిలా ఉండగా గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిశాయి. సంగారెడ్డి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా వరంగల్ జిల్లా కాపులకనపర్తి గ్రామంలో 21.8 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

## భారీ వర్షాల నేపథ్యంలో ఎస్సై కీలక ఆదేశాలు



**నిజాంపేట్, ఆగస్టు12 :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో మూడు నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో మూడు నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఎవరు ఉండరాదని ఎస్సై మధుసూదన్ రెడ్డి సూచించారు. పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు ఎవరూ నీటిలోకి వెళ్లొద్దని తెలిపారు. మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాగులు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాటి వద్దకు వెళ్ళవద్దని, దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను హెచ్చరించారు. వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా మనుషులు వెళ్లొద్దని, పశువులను కూడా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను రోడ్లపైకి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు. ఎవరైనా ఆపదలో ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు, అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేస్తే సహాయాన్ని అందిస్తారని పేర్కొన్నారు.

# నందిగామ, భానూర్, క్యాసారం గ్రామాలను ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయండి

- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాలలకు త్వరితగతిన భూమి కేటాయింపులు చేయండి
- పాశమైలారం పరిధిలో కుంటలను కబ్జాల నుండి కాపాడండి
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు మండల పరిధిలోని భానూరు, నందిగామ, క్యాసారం గ్రామపంచాయతీలను సమగ్ర అభివృద్ధి కోసం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. ప్రధానంగా ప్రభుత్వం ఇటీవల పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో ఇంద్రేశం, జిన్నారం కేంద్రాలుగా నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడంతో పాటు.. వీటి పరిధిలోని గ్రామాలను డీ నోటిఫికేషన్ చేస్తూ గెజిట్ విడుదల చేసిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో పటాన్చెరు మండల పరిషత్ పరిధిలోని మొత్తం 19 గ్రామపంచాయతీలలో భానూరు, నందిగామ, క్యాసారం గ్రామాలు మాత్రమే మండల పరిధిలో మిగిలిపోయాయని తెలిపారు. మిగిలిన గ్రామాలు ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలోకి వెళ్ళాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న మూడు గ్రామాలు మరింత అభివృద్ధి, మెరుగైన పరిపాలన సౌలభ్యం కోసం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. గతంలో కోరిన విధంగా నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం పటాన్చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 69లో త్వరితగతిన భూమి కేటాయింపులు చేయాలని మరోమారు విజ్ఞప్తి చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించిన తరగతులు పటాన్చెరువు పట్టణంలోని డిగ్రీ కళాశాల భవనంలో ప్రారంభమయ్యాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడంతో భూమి కేటాయించిన వెంటనే పనులు ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. ప్రారంభించవచ్చని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలో గల కొత్త కుంట, పాపాయిగూడ కుంట, గొల్లవానికుంట, ఉబ్బాని కుంట, వడ్లవానికుంట, సౌకర్యవంతంగా ఆరోటోని కుంటల పరిధిలోని 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా ఆక్రములకు గురైందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కుంటలు ఆక్రమణలకు గురి కావడం మూలంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమలలో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకు ంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆరు కుంటల పరిధిలో ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై ఇప్పటికే హైడ్రా కమిషనర్ తో పాటు, నీటిపారుదల శాఖ ఇంజ నీర్ ఇన్ చీఫ్ అధికారులకు సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాశమైలారం గ్రామ పరిధిలో కుంటల అక్రమలపై వెంటనే విచారణ చేపడతామని తెలిపారు.

# డివిజన్ పరిధి అధికారులతో రివ్యూ సమావేశం



- గణేష్ ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు: తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ పరిధిలో ఆగస్టు నెలకు సంబంధించి క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించిన తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, ఈ సమావేశంలో డివిజన్ పరిధిలోని సిఐలు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు, జూలై నెలలో నమోదైన కొత్త కేసుల వివరాలు, పెండింగ్లో ఉన్న పాత కేసులో వివరాలు, ఇంకా పూర్తికాని విచారణ, పెండింగ్ లో ఉన్న కేసులు, ఎన్ బి డబ్ల్యూ సమీక్ష సమావేశం నిర్వహించారు, గ్రామాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు బాధ్యత వాటి పరిరక్షణ, ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని అప్పుడే ఏదైనా సమస్య తలెత్తినప్పుడు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడితే అని వివరించారు, డివిజన్ పోలీస్ స్టేషన్ లలో పెండింగ్ లో ఉన్న విచారణ కానీ కేసుల వివరాలను తెలుసుకొని వాటిని తొందరలోనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని తెలిపారు, ఈ నెలలో జరగనున్న గణేష్ ఉత్సవాలకు సంబంధించి నియమ నిబంధనలు, వినాయకుల వద్ద భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు, ఈ సమావేశంలో తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, సీఐ వెంకటరాజా గౌడ్, జాన్ రెడ్డి, ఎస్సైలు శివానందం, సుభాష్ గౌడ్, చైతన్య కుమార్ రెడ్డి,బాలరాజ్, నారాయణ గౌడ్, సృజన,రాజేష్, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

# మృత్యోర్మా అమృతంగమయ

ఇంతక్రితం నగేష్‌ని చూస్తే అసహ్యమేసేది. ఇప్పుడు కోపం వస్తోంది. చంపేయాలన్నంత కోపం%8% పగతో రగిలిపోతున్నాను. నేను పనిచేసే 'ఎథ్నిక్ సీరం ఇన్‌స్టిట్యూట్' నగేష్ స్థాపించిందే. ఇక్కడ పాముల నుంచి విషాన్ని తీసి, యాంటీవెనం సీరం తయారుచేస్తారు. టాక్సికాలజీలో పీజీ చేసిన నేను ఈ సంస్థలో చేరి నాలుగున్నర సంవత్సరాలు. నగేష్ మీద నాలో రగులుతున్న ప్రతీకారేచ్ఛ వయసు ఆరు నెలలు.'ఎలా చంపాలి?' అని ఎన్ని రాత్రుళ్లు నిద్ర లేకుండా ఆలోచించానో.. పాముల నుండి విషం తీయడం అత్యంత ప్రమాదకరమైన ప్రక్రియ. చిన్న పొరపాటు జరిగినా.. పాముకాటుకి గురి కావల్సిందే! నగేష్‌ని పాము కాటుకి గురిచేయడం కష్టమేమీ కాదు. ఎటొచ్చీ యాంటీవెనం ఇంజెక్షన్ అందుబాటులో లేకుండా చేయాలి. 'అదెలా!?' అనేదే ప్రస్తుతం నా ముందున్న ప్రశ్న.నేను పనిలో చేరిన మొదటి రోజే నన్ను అమితంగా ఆకర్షించిన వ్యక్తి రంగన్. ఐదున్నర అడుగుల పొడవు, నల్లటి శరీరఛాయ.. ఎంత చలాకీగా ఉంటాడో.. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ.. ఎంత ఒడుపుగా పాముల్ని ఒడిసి పట్టుకుంటాడో.. పాముల నుంచి విషాన్ని పిండటంలో అతని నైపుణ్యాన్ని చూడాల్సిందే. అవన్నీ తన తల్లి తరఫు బంధువులైనట్టు వాటితో ఎంత ప్రేమగా వ్యవహరిస్తాడో.. వాటికి రకరకాల పేర్లు పెట్టి.. 'హాయ్.. ఎలా ఉన్నావు? ఆకలేస్తోందా? ఎందుకీరోజు డల్‌గా ఉన్నావు? నువ్వెంత మంది ప్రాణాల్ని కాపాడబోతున్నావో తెలుసా? యూ ఆర్ ద హీరో' అంటూ వాటిని పలకరిస్తూ ఉంటాడు. అతనితో ప్రేమలో పడ్డాక తెలిసింది.. అతను డిగ్రీ తర్వాత హెర్పిటాలజీ కోర్స్ చేశాడని. తమిళనాడులోని ఇరుల తెగకు చెందినవాడని.. పాముల్ని పట్టుకోవడంలో వాళ్లు నిష్ణాతులు. యేడాదిక్రితం నుంచి జరుగుతున్న సంఘటనలు ఒక్కటొక్కటిగా గుర్తుకు రాసాగాయి..ఆరోజు ఎప్పటికిమల్లే ఇన్‌స్టిట్యూట్ భవనం ముందు కొన్ని క్షణాలు వినమ్రంగా నిలబడ్డాను. ప్రాణాలు హరించే పాము విషం నుంచే ప్రాణాలు కాపాడే యాంటీవెనం తయారుచేస్తున్న ఈ సంస్థ.. నా కళ్లకు పవిత్రమైన దేవాలయంలా కనిపిస్తున్నది. అందుకు ఉపయోగపడుతున్న పాములు, గుర్రాలు లోపల కొలువున్న దేవతల్లా అనిపిస్తారు.ముఖద్వారం పక్కన 'హెచ్చరిక: ప్రమాదకరమైన పాములుండే స్థలం' అని రాసి ఉన్న బోర్డ్ ఉంది. బలంగా ఉన్న ఆ ద్వారాన్ని తెర్చుకుని లోపలికెళ్లాను.విశాలమైన గది.. వరుసగా పేర్చి ఉన్న గాజు పెట్టెలు.. వాటిలో అసహనంగా కదులుతున్న రకరకాల పాములు.. దీర్ఘచతురస్రాకారంలో ఉన్న ఆ పెట్టెల్లో.. పాములకు అవసరమైన వేడితోపాటు పల్చటి వెలుతురును అందించే ప్రత్యేకమైన లైట్లు వెలుగుతున్నాయి.నన్ను చూడగానే రంగన్ కళ్లు వింత కాంతితో మెరిశాయి."హాయ్ నీల్.. గుడ్ మార్నింగ్" అన్నాడు నవ్వుతూ.నా పేరు వినీల. రంగన్ నన్ను 'నీల్' అనే



పిలుస్తాడు. అతనలా పిలవడం నాకూ ఇష్టమే. నన్ను చూస్తే అతనికి నీలకురింజి పూలు గుర్తొస్తాయట. పన్నెండేళ్లకు ఒకసారి పూసే కురింజి పూలు.. నీలగిరి కొండల మీద నీలంరంగు తివాచీ పర్చినట్టు అత్యంత మనోహరంగా కనిపించే దృశ్యంలా ఉంటానట.అతను ఓ గాజుపెట్టెను తెరిచి, తన చేతిలో ఉన్న పొడవాటి స్నేక్ హుక్‌తో లోపలున్న పాముని బైటికి తీశాడు. అది ఐదడుగుల పొడవున్న నాగుపాము పాముల నుంచి విషం పిండటం రంగన్ పని. వాటి సాయంతో యాంటీవెనం తయారుచేయడం నా బాధ్యత. రంగన్ విషం పిండటంలో ఎంతటి నేర్పరో చూడాల్సిందే.రంగన్ స్నేక్ హుక్ సాయంతో పాముని అడుగున్నర పొడవున్న ప్లాస్టిక్ ట్యూబ్‌లోకి దూరేలా చేశాడు. పాము తల ట్యూబ్‌లోంచి కొద్దిగా బైటికి రాగానే.. చేత్తో దాని తల దగ్గర పట్టుకుని ట్యూబ్‌ని లాగేశాడు. టేబుల్ మీద సిద్ధంగా పెట్టుకున్న గాజుగిన్నెని తీసుకున్నాడు. దాని మూతి పల్చటి ప్లాస్టిక్‌తో బిగించి ఉంది. నాగుపాము తలమీద బొటనవేలు పెట్టి, దాని నోరు తెరిచి, గిన్నె అంచుకి ఆనించి.. మెల్లగా అదుముతూ పట్టుకున్నాడు. దాని కోరలు అందులో దిగబడి, బొట్లుబొట్లుగా గిన్నెలోకి పసుపుపచ్చ రంగులో బంగారంలా మెరుస్తున్న విషం జారింది. విషం పిండటం పూర్తయ్యాక, పాముని గాజు పెట్టెలోకి వదిలాడు.నాగుపాము వైపు మెచ్చుకోలుగా చూస్తూ.."థ్యాంక్యూ బ్రదర్! నీ కష్టం వృథా పోదు. చాలామంది ప్రాణాల్ని కాపాడటానికి పనికొస్తుంది. నీకు సంతోషమేగా! నీకో కానుకనివ్వనా?" అంటూ ప్లాస్టిక్ కంటెయినర్లో ఉన్న ఎలుకల్లోంచి ఓ ఎలుకను పట్టుకారుతో పట్టుకుని, గాజుపెట్టెలోకి విసిరేసి తాళం వేశాడు.'ఎక్సలెంట్!' అంటూ అతని వైపు మెచ్చుకోలుగా చూసి, మొదటి అంతస్తులో ఉన్న లాకర్ రూం వైపు నడిచాను. ఆ గదిలో ఓవైపు మైనస్ నలభై డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో విషాన్ని భద్రపరిచే రిఫ్రిజిరేటర్లు ఉన్నాయి. మరో వైపున్న రిఫ్రిజిరేటర్లలో యాంటీవెనం వయల్స్ భద్రపరిచి ఉన్నాయి. విషం ఉన్న బాటిల్‌లోంచి సిరంజితో కొద్దిపాటి విషాన్ని తీసుకుని.. గుర్రాలున్న ఎన్‌క్లోజర్‌లోకి ప్రవేశించాను.వాటిల్లో నాకు చాలా ఇష్టమైన గుర్రం షిఫా. షిఫా అంటే.. హీలింగ్ అని అర్థం. నేను రావడం గమనించిన షిఫా.. తన మెడను నావైపు సాచింది. దాని మెడను ప్రేమగా కౌగిలించుకుని, జూలుని మెల్లగా దువ్వసాగాను. షిఫా సంతోషంతో వింత శబ్దాలు చేయసాగింది."నేనంటే నీకెంతిష్టమో.. నాక్కూడా నువ్వంటే అంతిష్టం. ప్రజల ప్రాణాలు కాపాడటానికి నువ్వు చేస్తున్న త్యాగం చాలా గొప్పది" అన్నాను.నా మాటలు షిఫాకు అర్థం కావని తెలుసు. కానీనా ఆంతర్యం దానికి తెలుసు."తయారుగా ఉన్నావా? నీలోకి విషం ఎక్కించబోతున్నాను" అన్నాను దాని కళ్లలోకి చూస్తూ.అది గట్టిగా సకిలించింది. నా చెవులకది.. "నేనా గుర్రమంత విలువ కూడా చేయనా? దాని మెడని ఎంత ప్రేమగా కౌగిలించుకున్నావో చూశాగా. నాకా అదృష్టం ఎప్పుడు కలుగచేస్తావు?" అన్నాడునేనేమీ సమాధానం ఇవ్వకుండా షిఫాకు ఇంజెక్షన్ ఇవ్వడంలో మునిగిపోయాను."సమాధానం చెప్పవేంటి? నీ అనుగ్రహం కోసం ఎదురుచూస్తున్నానని తెలుసుగా. ఎప్పుడు కరుణిస్తావు?" అన్నాడు మళ్లా.మరో గుర్రానికి ఇంజెక్షన్ ఇవ్వడానికి వెళ్తున్నప్పుడు నా వెనకే వచ్చాడు."నువ్వు షిఫాని ప్రేమగా తాకినా.. నా గుండె జెలసీతో మండిపోతుందని తెలుసా?" అన్నాడు.దానిక్కూడా నేనేమీ సమాధానం ఇవ్వలేదు."ఆ రంగన్ గాడిలో ఏముందని వాడితో సన్నిహితంగా ఉంటున్నావు? వాడు ట్రైబల్. ఎంత నల్లగా ఉంటాడో గమనించావా? పాలమీగడ లాంటి నీ ఒంటి రంగుకి వాడి కాకి నలుపుకి ఏమైనా జోడీ కుదుర్తుందా? నన్ను చూడు. అందంగా లేనా? ఎందుకు నన్ను కాదంటున్నావు?" తొందరలోనే పెళ్లి చేసుకోబోతున్నామని తెలిసి కూడా ఇలా వెంటబడటం సంస్కారం కాదు. ఇక రంగంటారా? రంగన్ చర్మం రంగు నలుపు. కానీ అతని హృదయం మాత్రం స్వచ్ఛమైన తెలుపు. అతను ట్రైబల్ అని అన్నారు కదా. ట్రైబల్స్ మనుషులు కారా? కుళ్లూ కుతంత్రాలు తెలియని, అమాయకమైన మనుషులు వాళ్లే. నరాల నిండా విషం నింపుకొని తిరిగే మనుషులకన్నా అమృత హృదయుడైన రంగన్ వెయ్యిరెట్లు నయం" అన్నాను.నాగుపాము బుసకొట్టినట్టు హూంకరిస్తూ వెళ్లిపోయాడు.షిఫా నుంచి రక్తాన్ని తీసి, యాంటీ బాడీస్ ఉన్న ప్లాస్మాని వేరుచేసే యంత్రంలో పెట్టాను. యాంటీవెనంగా ఉపయోగపడే సీరంని వేరే బాటిల్‌లో నింపి, లాకర్ రూంలో ఉన్న ఫ్రిజ్‌లో పెట్టాను. ప్లాస్మా వేరుపడిన రక్తాన్ని షిఫా శరీరంలోకి తిరిగి ఎక్కించడం కోసం గుర్రాలశాలలోకి వెళ్తూ, బాధతో కూడిన సకిలింపులు విని, ఏమైందో అని కంగారుపడుతూ పరుగెత్తాను.

# పులివెందులలో ఓటమిని జీర్ణించుకోలేక వైసీపీ విష ప్రచారం మంత్రి వీరాంజనేయ స్వామి ధ్వజం

**విజయవాడ, ఆగస్టు12:** పులివెందల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలపై మంత్రి డోల వీరాంజనేయ స్వామి స్పందించారు. పులివెందులలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు. లా అండ్ ఆర్డర్ కాపాడుతూ.. ప్రజలకు కడప జిల్లా పోలీసులు భద్రత కల్పిస్తున్నారని వెల్లడించారు. మంగళవారం) తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రీజనల్ కాన్ఫరెన్స్‌లో మంత్రి డోల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. వైసీపీ నేతలు ఇంటింటికీ తిరిగి ఓట్లు అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. ఈరోజు దాదాపుగా రూ.100 కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నారని ఆరోపించారు మంత్రి డోల వీరాంజనేయ స్వామి.ఓటమిని జీర్ణించుకోలేక రెక్కింగ్..154 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిన వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మంత్రి డోల వీరాంజనేయ స్వామి విమర్శించారు. ఈరోజు పులివెందులలో కూడా వైసీపీ ఓటమి ఖాయమని.. వారు జీర్ణించుకోలేకపోతున్నారని ఆక్షేపించారు. ఓటమిని జీర్ణించుకోలేక రెక్కింగ్ చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే 35శాతం ఓటింగ్ జరిగిందని చెప్పుకొచ్చారు. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేశారని అంటున్నారని.. మరి టీడీపీ ఎమ్మెల్సీని కూడా అరెస్ట్ చేశారు కదా అని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని ఉద్ఘాటించారు. వైసీపీ లాగా తాము ధర్నాలు గొడవలు చేయడం లేదని చెప్పుకొచ్చారు మంత్రి డోల వీరాంజనేయ స్వామి.ప్రస్తుతానికి పులివెందులలో ఉప ఎన్నిక ప్రశాంతంగా నడుస్తోందని... ఈ ఎన్నికలో కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ప్రతిదాన్ని రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. చట్టాన్ని గౌరవించాలని... ఏకపక్షంగా రాజకీయం చేయటాన్ని ఎవరూ ఉపేక్షించరని హెచ్చరించారు మంత్రి డోల వీరాంజనేయ స్వామి.వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో వినూత్న మార్పులవెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో వినూత్నమార్పులు తెస్తున్నామని నొక్కిచెప్పారు. పిల్లలకు వసతి, చదువు పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. నాణ్యమైన బియ్యం ఇచ్చే సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ మరువలేనిదని ఉద్ఘాటించారు. రూ. 143 కోట్లతో హాస్టళ్లను రిపేర్లు చేయిస్తున్నామని.. హాస్టళ్లకు రూ.100 కోట్లకు పైగా నిధులు కేటాయించామని గుర్తుచేశారు. హాస్టళ్లలో ఉన్న పిల్లలు ఎవరూ తక్కువ కాదని అన్నారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడించారు. వార్డెన్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ వర్క్ షాప్‌లో చర్చిస్తామని మంత్రి డోల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.



# మమ్మల్ని ఆపకండి.. ఓటు వేసేందుకు పంపించండి సార్ పోలీసుల కాళ్లు పట్టుకున్న ఓటర్లు

**పులివెందుల,:** ఏపీలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. టీడీపీ గూండాలు ఇష్టారాజ్యంగా దొంగ ఓట్లు వేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల కమిషన్‌తో కలిసిపోయి దొంగ ఓట్లు వేస్తున్నప్పటికీ పోలీసులు వారికే వంతపాడుతూ చోద్యం చూస్తూ ఉండిపోతున్నారని మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే తమను ఓటు వేసేందుకు అనుమతించడం లేదని.. తమ ఓట్లు వేరే వాళ్లు వేసేశారని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే పలు వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. వీటిలో కొన్నింటిని వైసీపీ తమ సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు చేసింది.పులివెందుల మండలం కనంపల్లిలో ఓటు వేసేందుకు వెళ్తున్న వారిని పోలీసులు అడ్డుకున్నారు. వారి దగ్గర నుంచి ఓటర్ స్లిప్పులు లాక్కోవడంతో తమను ఓటు వేసేందుకు వెళ్లనివ్వాలని బతిమిలాడారు. ' మమ్మల్ని ఆపకండయ్యా.. మా ఓటు మమ్మల్ని వేయనీయండయ్యా' అంటూ పోలీసులను అభ్యర్థించారు. వారి కాళ్లు పట్టుకుని బతిమిలాడారు. అయినప్పటికీ పోలీసులు కనికరించకపోవడం గమనార్హం. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వాహనాలను పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపించేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కనంపల్లి వద్ద పోలీసులు ధర్నాకు దిగారు.మా ఓటు వేసుకునే పరిస్థితి మాకు లేదని పలువురు ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. తమ ఊరిలో టీడీపీ బయటి వ్యక్తులు 100 మంది తిష్ట వేశారని.. తమ స్లిప్ తీసుకుని తరిమివేశారని మండిపడ్డారు. ఓటు వేయకుండానే వెనక్కి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.ఓటు వేద్దామని బెంగళూరు నుంచి నల్లపరెడ్డి పల్లెకు వచ్చానని.. కానీ ఈలోపే తన ఓటు ఎవరో వేసేశారని మరో మహిళా ఓటర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదంతా చూస్తుంటే నారా రాజ్యాంగం నడుస్తున్నట్లు కనిపిస్తోందని అన్నారు. ఇదంతా చూస్తుంటే పులివెందుల, ఒంటిమిట్టలో జరుగుతున్న జడ్పీటీసీ ఎన్నికలు టీడీపీ వర్సెస్ వైసీపీలా లేదని.. పోలీసులు వర్సెస్ వైసీపీలా పోరు జరుగుతుందని వైసీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పోరులో ప్రజాస్వామ్యం ఓడిపోయిందని మండిపడ్డారు.



# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సీఎం చంద్రబాబు కీలక సూచనలు

**అమరావతి, ఆగస్ట్ 12:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో మరో పథకం అమలకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా 'స్త్రీ శక్తి' పథకంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకం అమలు కానున్న నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. రద్దీ నిర్వహణ, మర్యాదపూర్వక ప్రవర్తన, భద్రత ముఖ్యమని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అలాగే మహిళలకు ఉచిత ప్రయాణం కారణంగా.. ఆటో డ్రైవర్లకు సాయంపై సమగ్ర అధ్యయనం జరగాల్సి ఉందన్నారు. ఈ అంశంపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించాలని ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు.2024, మే, జూన్ మాసాల్లో జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు కూటమి పార్టీకి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన పలు హామీలను ఈ కూటమి సర్కార్ ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తోంది. ఇప్పటికే పలు హామీలను అమలు చేసింది. తాజాగా అంటే.. ఆగస్ట్ 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించనుంది. ఈ పథకానికి స్త్రీ శక్తి పేరు పెట్టారు. ఈ పథకాన్ని సీఎం చంద్రబాబు శుక్రవారం ప్రారంభించనున్నారు. జిల్లాలో మంత్రులు ప్రారంభించనున్నారు.మరోవైపు ఇప్పటికే కర్ణాటక, తెలంగాణల్లో ఈ మహిళ ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తున్నార. ఈ పథకం వల్ల మహిళలు భారీగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. జీరో టికెట్‌తో వారంతా రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణిస్తున్నారు. అందువల్ల తెలంగాణలోని రేవంత్ ప్రభుత్వం ప్రతి ఏటా రూ. 2 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లిస్తోంది. దాదాపుగా కర్ణాటకలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. ఈ పథకం అమలుపై ఏపీ ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేసింది. అందులో భాగంగా ఈ పథకం అమలవుతున్న కర్ణాటక, తెలంగాణాల్లో ఏపీ అధికారులు, మంత్రుల బృందం పర్యటించింది. అందుకు సంబంధించిన వివరాలు సేకరించి.. ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఆ క్రమంలో ఈ పథకం అమలు చేయాలని నిర్ణయించారు. అయితే ఈ పథకం గతంలోనే ప్రారంభించాలని ప్రభుత్వం భావించింది. కానీ వివిధ కారణాల వల్ల ఈ పథకం వాయిదా పడుతూ వస్తోంది. చివరకు ఈ ఏడాది 15వ తేదీన ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు.



# ఒంగోలులో విచారణకు హాజరైన దర్శకుడు రాంగోపాల్ వర్మ

**ప్రకాశం, ఆగస్టు 12** ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో విచారణకు ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మహాజరయ్యారు.(మంగళవారం) ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు నోటీసులు అందుకున్న రాంగోపాల్ వర్మ విచారణకు హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ ఫొటోలను వర్మ మార్ఫింగ్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి.వ్యూహం సినిమా ప్రమోషన్‌లో భాగంగా నాయకుల ఫొటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ కించపరిచారు. రాంగోపాల్ వర్మపై గతేడాది నవంబర్ 10వ తేదీన మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 7వ తేదీన విచారణకు వర్మ వచ్చారు. మరోసారి నోటీసులు జారీ చేయడంతో విచారణకి రాంగోపాల్ వర్మ హాజరయ్యారు.రాంగోపాల్ వర్మ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. గత విచారణ సమయంలో వర్మ తన సెల్‌ఫోన్ తీసుకురాలేదు. రాంగోపాల్ వర్మ సెల్ ఫోన్‌లో ఆధారాలు కోసం పోలీసులు పరిశీలిస్తున్నారు. ఏపీ ఫైబర్ నెట్ నుంచి రాంగోపాల్ వర్మకి రూ.2కోట్లు చెల్లించింది గత వైసీపీ ప్రభుత్వం. ఆ రూ.2కోట్ల వ్యవహారంలోనూ ఆర్జీవీని విచారిస్తున్నారు. పోలీసులు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేయడం వెనుక ఉన్న వారి గురించీ పోలీసులు ఆరా తీస్తున్నారు.



# ఖాకీలు వదిలి పచ్చ చొక్కాలు వేసుకోండి పోలీసులపై అంబటి రాంబాబు ఆగ్రహం

**పులివెందుల:** ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు జరుగుతున్న తీరుపై మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చరిత్రలో ఎన్నడూ జరగనంత ఘోరంగా ఈ ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. జమ్మలమడుగు, కమలాపురం ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ కార్యకర్తలు ఇక్కడ క్యూలైన్లలో నిలబడి ఓట్లు వేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ కార్యాలయంలో అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ.. దొంగ ఓట్లు వేసేవారిని అడ్డుకోకుండా.. పోలీసులే స్వయంగా వారిని తీసుకెళ్లి దొంగ ఓట్లు వేయిస్తున్నారని విమర్శించారు. దొంగ ఓట్లు వేసే వాళ్ల పేర్లతో సహా వైసీపీ నేతలు వివరాలను తెలిపారని అన్నారు.వైసీపీ నాయకులు, కార్యకర్తలను పోలింగ్ బూత్‌ల దగ్గరకు కూడా రానివ్వకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. తమ పార్టీ ఎంపీ అవినాశ్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ఇష్టానుసారంగా తిప్పారని అన్నారు. ఖాకీ దుస్తులు వేసుకున్న సంగతి కూడా మరిచిపోయి టీడీపీ ఏజెంట్‌లా ఎన్నికలు జరిపే కార్యక్రమాన్ని డీఐజీ కోయ ప్రవీణ్ చేపట్టారని మండిపడ్డారు. ఆయన ఇంత దారుణంగా ప్రవర్తిస్తే సమాజం చూస్తూ ఊరుకుంటుందా అని ప్రశ్నించారు. పులివెందుల వైసీపీ కార్యాలయంలో ఎంపీ అవినాశ్ రెడ్డి కూర్చుంటే స్వయంగా డీఐజీ వెళ్లారని.. మరో డీఎస్పీ నానా దుర్భాషలు ఆడారని, ఆఫీసు బయట ఉన్న జనాన్ని చెదరగొట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. మీరు ఖాకీలు వదిలి..పోలీసులే స్వయంగా వారిని తీసుకెళ్లి దొంగ ఓట్లు వేయిస్తున్నారని విమర్శించారు. దొంగ ఓట్లు వేసే వాళ్ల పేర్లతో సహా వైసీపీ నేతలు వివరాలను తెలిపారని అన్నారు. పచ్చ చొక్కాలు వేసుకుని తిరిగితే బాగుంటుందని ఎద్దేవా చేశారు.సాయంత్రం 5 గంటల వరకు విచ్చలవిడిగా పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలు చేసుకునేందుకు అవినాశ్ రెడ్డిని అడ్డుకుంటున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. చంద్రబాబు దగ్గర శభాష్ అనిపించుకునే ప్రయత్నాలు డీఐజీ కోయ ప్రవీణ్ చేస్తున్నారని ఆరోపించారు. దీనికి తప్పనిసరిగా మూల్యం చెల్లించకతప్పదని ఆయన హెచ్చరించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతుంటే మా ఓటు మాకు ఇప్పించాలని జనం పోలీసుల కాళ్లు ఎందుకు పట్టుకుంటారని ప్రశ్నించారు. మహిళలు తమ ఓటు కోసం ఎందుకు ధర్నా చేస్తారని నిలదీ శారు.నేను రాజకీయాల్లోకి వచ్చాక ఇలాంటి రాజకీయాలు చూడలేదని అంబటి రాంబాబు విమర్శించారు. మీరు తీసు కొచ్చిన ఈ సంస్కృతి.. రేపు మిమ్మల్ని, మీ కొడుకును వెంటాడదా అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని నిలదీశారు. చంద్రబాబు చరిత్రహీనుడిగా మిగిలిపోతారని ఆయన వ్యాఖ్యానించారు. మీకు ఓటేసిన వాళ్లకు చంద్రబాబు ఏంటి.. ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారనే భావన కలగదా అని ప్రశ్నించారు.



# టీటీడీకి హైదరాబాద్‌కు చెందిన భక్తుడు భారీ విరాళం అందజేత

**తిరుమల :** హైదరాబాద్‌కు చెందిన కాప్టన్ సర్వీసెస్ సంస్థ అధినేత కొడాలి శ్రీకాంత్ మంగళవారం టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. కోటి, వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు.టీటీడీకి రెండు బ్యాటరీ బగ్గీలు విరాళంబెంగుళూరుకు చెందిన మరో భక్తుడు చంద్ర శేఖర్ మంగళవారం టీటీడీకి రూ.11 లక్షలు విలువైన రెండు బ్యాటరీ బగ్గీ వాహనాలను విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ముందు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి డిప్యూటీ ఈవో లోకనాథంకు వాహన తాళాలు అందజేశారు.



# కాల్చి పడేస్తా నా కొడకా

**పులివెందుల:** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎన్నికల్లో ఎన్నికల కమిషన్‌తో కలిసి టీడీపీ రిగ్గింగ్‌కు పాల్పడుతోందని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతో ఉద్రిక్తతలు పెరగకుండా ఉండేందుకు పలువురు వైసీపీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే పులివెందుల వైసీపీ కార్యాలయానికి వచ్చిన కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని ఆఫీసులోనే నిర్బంధించారు. వైఎస్ అవినాశ్ రెడ్డిని నిర్బంధించడాన్ని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తప్పుబట్టారు. వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున వైసీపీ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో అక్కడకు వచ్చిన వైసీపీ కార్యకర్తలను వెళ్లిపోవాలని పోలీసులు సూచించారు. అయినప్పటికీ వాళ్లు వినిపించుకోకపోవడంతో పోలీసులు, వైసీపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం నెలకొంది. ఈ క్రమంలో గుర్రైన డీఎస్పీ కోయ ప్రవీణ్ వైసీపీ కార్యకర్తలపై మండిపడ్డారు. కాల్చిపడేస్తా నా కొడకా.. ఏమనుకుంటున్నావ్.. యూనిఫాం ఇక్కడ అంటూ వారికి వార్నింగ్ ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.ఈ సందర్భంగా అవినాశ్ రెడ్డి మాట్లాడుతూ.. పులివెందులపై చంద్రబాబు, లోకేశ్ పగబట్టారని అన్నారు. రిగ్గింగ్ జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. పోలీసులు చేయాల్సిన నష్టమంతా చేశారని.. ఇంకా ఏం చేయాలనుకున్నా చేసుకోనివ్వండని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. అన్నింటిని న్యాయపరంగా ఎదుర్కొందామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అవినాశ్ రెడ్డి మాట్లాడుతూ.. పులివెందులపై చంద్రబాబు, లోకేశ్ పగబట్టారని అన్నారు. రిగ్గింగ్ జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. పోలీసులు చేయాల్సిన నష్టమంతా చేశారని.. ఇంకా ఏం చేయాలనుకున్నా చేసుకోనివ్వండని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. అన్నింటిని న్యాయపరంగా ఎదుర్కొందామని స్పష్టం చేశారు.



# రెచ్చిపోయిన వైసీపీ మూకలు ఓటు వేయడానికి వెళ్తున్న వారిపై దాడి

**కడప:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా వైసీపీ మూకలు రెచ్చిపోతున్నాయి. ఓటర్లను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు దాడులకు సైతం తెగబడుతున్నారు. పులివెందులలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ గూండాలు దాడికి పాల్పడ్డారు. ఓటు వేసేందుకు కానేపల్లె నుంచి అచ్చువెల్లికి వెళ్తున్న టీడీపీ శ్రేణులపై దౌర్జన్యం చేశారు. ఓటు వేయడానికి వెళ్తున్న వారి కారును ఆపి రౌడీయిజం చేశారు.టీడీపీకి అనుకూలంగా ఓటు వేయ్యొద్దంటూ కేకలు పెడుతూ కారు ధ్వంసం చేశారు వైసీపీ గూండాలు. దీంతో ఓటర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మరోవైపు ఒంటమిట్టలోని చింతరాజుపల్లె, రాచపల్లిలో తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. చింతరాజుపల్లె పోలింగ్ బూత్‌లో వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. బూత్‌లో టీడీపీ, వైసీపీ ఏజెంట్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కణంపల్లిలోనూ పోలీసులు, స్థానికుల మధ్య వాగ్వాదం జరిగింది. బయట వ్యక్తులు పోలింగ్ కేంద్రాల్లోకి వచ్చారంటూ స్థానికులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా, పులివెందులలో ఉదయం 10 గంటలకు సమయానికి 20.96 శాతం పోలింగ్ నమోదు అవ్వగా.. ఒంటిమిట్టలో ఇదే సమయానికి 14.87 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఈ ఎన్నికలతో జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.అయితే, పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని పోలీసులు, ఎన్నికల అధికారులు చెబుతున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ్గకుండా కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ముందుజాగ్రత్తగా పలువురు టీడీపీ, వైసీపీ నేతలను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు పెద్దఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద మహిళలు, వృద్ధులు సైతం బారులు తీరినట్లు చెబుతున్నారు. వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు ఎన్నికల అధికా రులు తెలిపారు.ఉదయం నుంచే చురుగ్గా పోలింగ్ జరుగు తోందని, పోలింగ్ శాతం మరింత పెరిగే ఛాన్స్ ఉందని అంటు న్నారు. మరోవైపు పోలింగ్ కేంద్రాల వద్ద మైక్, ర్యాలీలపై నిషే ధం విధించినట్లు పోలీసులు పేర్కొన్నారు. డ్రోన్లు, సీసీ కెమెరా లతో నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. కాగా, పులివెందులలో 35 సంవత్సరాల తర్వాత రిగ్గింగ్ లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయనిస్థానికులుచెబుతున్నారు.



## జస్టిస్ వర్మ నోట్ల కట్టల ఉదంతం కీలక మలుపు
## అభిశంసన తీర్మానాన్ని స్వీకరించిన లోక్‌సభ స్పీకర్



**న్యూ ఢిల్లీ :** ఇంట్లో నోట్ల కట్టలు లభించిన ఘటనలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఆయన అభిశంసన కోసం లోక్‌సభ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా స్వీకరించారు. ఈ ఉదంతంపై విచారణ కోసం ముగ్గురు సభ్యులతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్యానెల్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ఎమ్ఎమ్ శ్రీవాత్సవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు సభ్యులుగా ఉన్నారు.అభిశంసన తీర్మానంపై ప్రతిపక్ష, పాలక పక్షానికి చెందిన 146 మంది సంతకం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అభిశంసన ప్రక్రియ ప్రారంభం కావాల్సిందేనని అన్నారు. అవినీతికి పార్లమెంటు పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని అన్నారు.ఇక స్పీకర్ ఏర్పాటు చేసిన కమిటీ ఈ ఉదంతానికి సంబంధించిన సాక్షులు ప్రశ్నించి, ఆధారాలను పరిశీలిస్తుంది. విచారణ అనంతరం, తుది నివేదికను స్పీకర్‌కు సమర్పిస్తుంది. అనంతరం నివేదికను సభ ముందు ఉంచుతారు. ఈ ఉదంతంలో న్యాయమూర్తి దోషిగా తేలిన పక్షంలో ఆయన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. రాజ్యసభలో కూడా ఇదే ప్రక్రియను అమలు చేస్తారు. ఉభయ సభలు ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తారు.

## పూర్తి అధికారం పార్లమెంట్‌కే ఉంది
## ఈసీకి లేదు :స్పీకర్ అప్పావు



**చెన్నై:** కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహారశైలిని అసెంబ్లీ స్పీకర్ అప్పావు తప్పుబట్టారు. పూర్తి అధికారం పార్లమెంట్‌కే ఉందని ఎన్నికల సంఘానికి లేదన్నారు. ఆయన తిరునెల్వేలిలో మీడియాతో మాట్లాడుతూ, ఒక వ్యక్తి ఆరోపణలు చేస్తే, అది అబద్ధమని నిరూపించకుండానే ఆ వ్యక్తిని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం తప్పన్నారు. ఇలాంటి చర్యలకు కేంద్ర ఎన్నికల సంఘం అండగా ఉండటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానంలో ఐఐటీ వంటి పోటీ పరీక్షల్లో ఉన్నతశ్రేణి వర్గాలకు చెందిన విద్యార్థులు గురుకులాల్లో విద్యాభ్యాసం చేయడం వల్ల ఉన్నత చదువులకు వెళ్ళే పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రూ.14 వేల కోట్ల రుణాలను రద్దు చేశారన్నారు. పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అదేసమయంలో త్రిభాషా విద్యా విధానానికి మన రాష్ట్రంలో చోటు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానంలో ఒక విద్యార్థి 3, 5, 8 తరగతుల్లో ఉత్తీర్ణులైతేనే పై చదువులకు వెళ్ళే పరిస్థితి ఉంటుందని లేనిపక్షంలో కూలి పనులు వెళ్ళాల్సి ఉంటుందని స్పీకర్ అప్పావు అభిప్రాయపడ్డారు.

## రాజన్నను మళ్లీ మంత్రివర్గంలోకి తీసుకోవాలి.



**తుమకూరు జిల్లా :**మంత్రివర్గం నుంచి కేఎన్ రాజన్నను తొలగించడాన్ని నిరసిస్తూ ఆయన మద్దతుదారులు ఆందోళన చేపట్టారు. తుమకూరు జిల్లా లోని మధుగిరి పట్టణంలో మంగళవారం పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు మధుగిరి బంద్‌కు పిలుపునిచ్చారు. వేలాది మంది కార్యకర్తలు, మద్దతుదారులు రాజన్నకు మద్దతుగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఓ మద్దతుదారుడు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. పలువురు కార్యకర్తలు అడ్డుకున్నారు. మధుగిరి మునిసిపాలిటీ వార్డు సభ్యులు, నేతలు సామూహిక రాజీనామాలు చేశారు. రాజన్న మద్దతుదారులు నిరసనగా ప్రదర్శన నేపథ్యంలో ఈ వ్యవహారంలో బీజేపీ సైతం స్పందించింది. శాసనసభ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభానికి ముందు ప్రతిపక్ష నాయకుడు ఆర్ అశోక్ ప్రభుత్వంలో నుంచి రాజన్నను ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. దానిపై వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.స్పీకర్ ఖాదర్ కల్పించుకొని ఇది పార్టీ అంతర్గత విషయమన్నారు. అయితే, బీజేపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం చెప్పారు. రాజన్న తొలగింపుకు దారితీసిన కుట్రలు, కాంగ్రెస్‌లోని అంతర్గత విభేదాలపై ప్రతిపక్ష నాయకులు సూటిగా ప్రశ్నలు లేవనెత్తారు. ఎన్నికల అంశంలో చేసిన వ్యాఖ్యలతోనే రాజన్నను అధికార పార్టీ పక్కనపెట్టిందని.. నిజం చెప్పేవారిని ఎప్పుడూ బలి చేస్తారా? అని అశోక్ ప్రభుత్వాన్ని నిలదీశారు. శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు నారాయణస్వామి ఈ అంశంపై గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి రాసిన లేఖను చదివారు. కాంగ్రెస్ చీఫ్ విప్ సలీం అహ్మద్ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ విషయంపై వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. కేఎన్ రాజన్నను మంత్రివర్గం నుంచి తొలగించిన నేపథ్యంలో కర్నాటక కాంగ్రెస్‌లో మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. ఈ వ్యవహారంతో మరోసారి రాజకీయంగా గందరగోళ పరిస్థితి నెలకొన్నది. రాజన్న తొలగింపునకు కారణాలు చెప్పాలని మద్దతుదారులతో పాటు ప్రతిపక్షాలు సైతం డిమాండ్ చేస్తున్నాయి.

## జెండా కోడ్ సవరణల పుణ్యం



**కర్ణాటక :** భారత త్రివర్ణ పతాకాన్ని తయారు చేసే ఏకైక అధీకృత కేంద్రం, సరఫరాదారు అయిన.. కర్ణాటక రాష్ట్రం బెంగేరిలోని 'కర్ణాటక ఖాదీ గ్రామోద్యోగ సంయుక్త సంఘం జెండా అమ్మకాలలో తీవ్ర తగ్గుదలను ఎదుర్కొంటోంది. ఈ సంవత్సరం కేకేజీఎస్ఎస్ టర్నోవర్ రూ.49 లక్షలకు పడిపోయింది. ఎర్రకోటకు, విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలకు బెంగేరి నుంచే జెండాలను సరఫరా చేసేవారు. అయితే 2022లో భారత జెండా కోడ్‌కు సవరణల తర్వాత ఈ జెండాల తయారీ కేంద్రం ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లింది.1957 నవంబర్ 7న వెంకటేష్ మాగడి, శ్రీరంగ కామత్ వంటి గాంధేయ నాయకులు %ఖఖ+టూ%ను స్థాపించారు. కర్ణాటకవ్యాప్తంగా ఉన్న 58 ఖాదీ, గ్రామీణ పరిశ్రమ సంస్థలను ఏకం చేశారు. మొత్తం 17 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ కేంద్రంలో కుట్టు యూనిట్లు, ఉత్పత్తి సౌకర్యాలు, ఒక టెక్స్‌టైల్ శిక్షణ కళాశాల ఉన్నాయి. ప్రతి జెండాను 60 కుట్టు యంత్రాలపై చేతితో తయారు చేస్తారు. కఠినమైనప్రమాణాలకు అనుగుణంగా ప్రతి జెండాను 18 సార్లు పరీక్షిస్తారు.2022లో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా జరిగిన 'హర్ ఘర్ తిరంగ' ప్రచారం తర్వాత సాంప్రదాయ ఖాదీ, పట్టు, ఉన్ని వెర్షన్లతోపాటు పాలిస్టర్ త్రివర్ణాలను అనుమతించడానికి కేంద్ర ప్రభుత్వం జెండా కోడ్‌ను సవరించింది. అప్పటి నుంచి బెంగేరిలో జెండాలు అమ్మకాలు తగ్గిపోయాయి. చౌక ధర, యంత్రాలతో తయారీ కారణంగా పాలిస్టర్ జెండాలు మార్కెట్‌లో వేగంగా ఆధిపత్యం చేశాయి. దాంతో బెంగేరిలో జెండాల అమ్మకాలు దారుణంగా పడిపోయాయి.

## తిక్క రేగిందంటే బ్రహ్మోస్ క్షిపణుల వర్షం కురిపిస్తాం
## బిలావల్‌కు మిథున్ చక్రవర్తి వార్నింగ్


**న్యూ ఢిల్లీ :** భారత్‌తో యుద్ధం రావొచ్చంటూ పిచ్చి ప్రేలాపనలు చేసిన పాక్ నేత బిలావల్ భుట్టోపై బీజేపీ నేత మిథున్ చక్రవర్తి మండిపడ్డారు. తిక్కరేగిందంటే మిస్సైళ్ల వర్షం కురిపిస్తామని హెచ్చరించారు.'ఇలాంటి వ్యాఖ్యలకు మాకు తిక్క రేగిందంటే వరుస పెట్టి బ్రహ్మోస్ క్షిపణులను ప్రయోగిస్తాము' అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత డ్యాములు కూల్చేస్తామంటూ పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలపై కూడా మిథున్ చక్రవర్తి తనదైన శైలిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. '140 కోట్ల మంది మూత్ర విసర్జన కోసం డ్యామ్ కట్టే ఆలోచనలో ఉన్నాము. ఆ తరువాత డ్యామ్ గేట్లు తెరిస్తే భారీ సునామీ వస్తుంది. ఇదంతా బిలావల్‌ను ఉద్దేశించి అన్నాను. పాక్ ప్రజలపై నాకు ఎలాంటి కోపం లేదు' అని మిథున్ చెప్పారు.అమెరికా మద్దతు లభించడమో మరొకటో తెలీదు కానీ గత కొద్ది రోజులుగా పాక్ నేతలు మళ్లీ పిచ్చి ప్రేలాపనలు మొదలెట్టారు. అమెరికా వేదికగా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ అణు హెచ్చరికలు చేశారు. తమ దేశ ఉనికికి ముప్పు వచ్చిన పక్షంలో తమతో పాటు సగం ప్రపంచం



అంతమైపోతుందంటూ ఉన్మాదంతో ఊగిపోయారు.ఈ క్రమంలో పీపీపీ పార్టీ నేత బిలావల్ భుట్టో కూడా రెచ్చిపోయారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. యుద్ధం మినహా మరో ప్రత్యామ్నాయం లేని పరిస్థితి భారత్ కల్పిస్తోందంటూ అన్యాయంగా బెదిరింపులకు దిగారు. పాక్‌తో ఘర్షణల్లో ఓటమి కారణంగానే భారత్ సింధు నదులపై డ్యామ్‌ల నిర్మాణానికి నడుం కట్టిందని అన్నారు. పహల్గాం దాడి తరువాత భారత్ పాక్‌కు బుద్ధి చెప్పేందుకు బహుళ అంచెల వ్యూహం ప్రయోగించింది. అటు ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలను మట్టి కరిపించడంతో పాటు సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందాన్ని కూడా నిలుపుదల చేసింది. ఇరు దేశాల మధ్య స్నేహసంబంధాల ఆధారంగా ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని అప్పట్లో భారత్ పేర్కొంది. తమపై పాక్ అకారణంగా విషం చిమ్ముతున్న నేపథ్యంలో ఒప్పందాన్ని కొనసాగించలేమని స్పష్టం చేసింది.

## మళ్లీ కాళ్ల బేరానికి దిగిన పాక్

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాంలో ఉగ్ర దాడి కారణంగా భారత్ తీసుకున్న కఠిన నిర్ణయాలతో పాకిస్థాన్ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌పై పాకిస్థాన్ రోజుకు ఒక రీతిగా వ్యవహరిస్తోంది. భారత్‌పై అణు బాంబు వేస్తామంటూ పాకిస్థాన్ సైనిక చీఫ్ అసిమ్ మునీర్ ప్రకటించారు. ఆ మరుసటి రోజే భారత్‌పై యుద్ధానికి దిగుతామంటూ ఆ దేశ విదేశాంగ శాఖ మాజీ మంత్రి బిలావల్ బుట్టో వెల్లడించారు. ఆ మరునాడే అంటే.. ఈ రోజు మంగళవారం సింధు జలాలను పునరుద్ధరించాలని భారత్‌ను పాకిస్థాన్ కోరింది.ఈ నదీ జలాల విషయంలో కోర్టు ఆర్బిట్రేషన్ వివరణను తాము స్వాగతిస్తామని పాక్ స్పష్టం చేసింది. ఈ ఒప్పందాన్ని పూర్తిగా అమలు చేయడానికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొంది. సింధూ జలాల ఒప్పందాన్ని అనుసరించి.. ఈ నదీ జలాలను వెంటనే పునరుద్ధరించాలని భారత్‌ను కోరింది. ఈ ఒప్పందంలో భాగంగా చేసుకున్న హామీలను నమ్మకంగా అమలు చేయాలని భారత్‌ను కోరింది. ఈ మేరకు పాకిస్థాన్ విదేశాంగ శాఖ మంగళవారం తన ఎక్స్ ఖాతా వేదికగా భారత్‌కు కోరింది.ఇంతకీ ఏం జరిగిందంటే..పెహల్గాం



ఉగ్రదాడి వెనుక కర్త, కర్మ, క్రియ అంతా పాకిస్థాన్ అని భారత్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో 1960లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య చేసుకున్న సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు భారత్ ప్రకటించింది. అలాగే పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. ఇక పాక్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకున్నాయి. అయితే సింధూ జలాలను భారత్ నిలిపివేసింది. దాంతో పాకిస్థాన్‌లో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది.అందులో భాగంగా నీటిని విడుదల చేయాలంటూ పాకిస్థాన్ కోరినా.. భారత్ మాత్రం కనికరించలేదు. అలాంటి వేళ.. ఈ నదీ జలాలపై భారత్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. కోర్టు ఆర్బిట్రేషన్‌ను పాకిస్థాన్ ఆశ్రయించింది. కోర్టు ఆర్బిట్రేషన్ ఇచ్చిన తీర్పును తాము తిరస్కరిస్తున్నామని భారత్ స్పష్టం చేసింది. ఈ కోర్టు ఆర్బిట్రేషన్ ఆదేశాలను తాము పరిగణంలోకి తీసుకోవడం లేదని పాకిస్థాన్‌కు భారత్ కుండ బద్దలు కొట్టిన సంగతి తెలిసిందే. ఈ సింధూ జలాల ఒప్పందంలో భాగంగా బియాస్, సట్లేజ్, రావి నదులపై భారత్‌కు హక్కులుంటే.. ఇండస్, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్ హక్కులను కలిగి ఉన్న విషయం విదితమే.

## ఓటర్ లిస్టులో 124 ఏళ్ల మహిళను గుర్తించడంపై
## గందరగోళం టీ షర్టులు ధరించి ఎంపీల నిరసన

**బీహార్:** బీహార్ రాష్ట్రంలో ఓటరు జాబితాపై పెద్ద దుమారం చెలరేగుతోంది. కారణం ఏంటంటే, ఓ 124 ఏళ్ల వృద్ధ మహిళ మింతా దేవి పేరు ఓటరు జాబితాలో కనిపించడమే. ఇది తెలిసిన ఇండియా కూటమి నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల కమిషన్‌ను గట్టిగా ప్రశ్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ వివాదంపై ప్రతిపక్షాలు ఈరోజు వినూత్న ంగా తమ నిరసన వ్యక్తం చేశాయి. మింతా దేవి ఫొటో ఉన్న టీ షర్టులు, వాటిపై 124 నాటౌట్ అని రాసి ఉన్న వాటిని ధరించి నిరసనలో పాల్గొన్నారు.మింతా దేవి ఎవరుఇటీవల బీహార్‌లో విడుదలైన ఓటరు ముసాయిదా జాబితాలో, మింతా దేవి అనే మహిళ వయస్సు 124 సంవత్సరాలు అని నమోదైంది. ఇది ప్రపంచంలోనే అత్యధిక వయస్సు కలిగిన వ్యక్తి వయస్సుకంటే ఎక్కువగా ఉండటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.




కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల తన ప్రజెంటేషన్‌లో ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ఇది నకిలీ జాబితా. ఎన్నో తప్పులు, అవకతవకలు ఉన్నాయని ఆరోపి ంచారు. ఇదే విషయాన్ని ఆధారంగా చేసుకుని, ప్రతిపక్షాలు ఎన్నికల కమిషన్, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి.కీలక నేతలంతా( ఆగస్టు 12న) పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, టీఎంసీకి చెందిన డెరెక్ ఓ బ్రెయిన్, డీఎంకేకు చెందిన టీఆర్ బాలూ, ఎన్సీపీ నేత సుప్రియా సులే వంటి కీలక నేతలంతా ఈ టీ-షర్టులు ధరించారు. ఈ టీ-షర్ట్ వెనుక భాగంలో 124 నాటౌట్ అని రాసి ఉంది. ఇది చూసినవారంతా ఆశ్చర్యపోతున్నారు.

## సడక్‌చాప్ ఆద్మీలా మాట్లాడుతున్న పాక్ ఆర్మీ చీఫ్ మండిపడిన ఒవైసీ

**న్యూఢిల్లీ:** అమెరికా వేదికగా పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునిర్ 'అణు' హెచ్చరికలు చేయడంపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యలు ఖండించదగినవని అన్నారు. ఆయన ఒక 'సడక్ చాప్ ఆద్మీ' (అవారా)లా మాట్లాడుతున్నాడంటూ విమర్శలు గుప్పించారు.'పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ వాఖ్యలు, బెదిరింపులు ఖండించదగినవి. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఆయన మన వ్యూహాత్మక భాగస్వామి అయిన అమెరికా వేదిక నుంచి ఈ మాటలు మాట్లాడటం. ఆయన 'సడక్‌చాప్ ఆద్మీ'లా మాట్లాడుతున్నాడు. పాకిస్థాన్ ఆర్మీ నిరంతరం బెదిరింపులకు పాల్పడుతుండటం, వారి మానసిక స్థితిని మనం గ్రహించాలి.పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ వాఖ్యలు, ఈ క్రమంలో భారతదేశం సిద్ధంగా ఉండటానికి మన రక్షణ బడ్జెట్‌ను పెంచాల్సి ఉంటుంది' అని ఒవైసీ అన్నారు



.భారతదేశానికి వ్యతిరేకంగా ఆసిమ్ మునిర్ తాజాగా 'అణు' వ్యాఖ్యలు చేశారు. తమది అణ్వస్త్ర దేశమని, తమ దేశ ఉనికికి ముప్పు వచ్చిన పక్షంలో తమతో పాటు సగం ప్రపంచ ం అంతమైపోతుందని ప్రేలాపన చేశారు. ఆసిమ్ మునీర్ హెచ్చరికలపై భారత విదేశాంగ శాఖ సైతం ఘాటుగా స్పందించింది. అమెరికా పర్యటన సందర్భంగా పాక్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలు తమ దృష్టికి వచ్చాయని, ఇలాంటి బాధ్యతారహితమైన వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది. అమెరికాకు మద్దతు ఇచ్చినప్పుడల్లా భారత్‌పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పాక్‌కు అలవాటేనని దుయ్యబట్టింది. పాక్ అణ్వాయు ధాలపై ఎవరి నియంత్రణ ఉందో దీనిని బట్టే స్పష్టమవుతోందని మునీర్ వ్యాఖ్యలను సమర్థవంతంగా తిప్పికొట్టింది.

## మళ్లీ సహనం కోల్పోయిన జయాబచ్చన్.

**ఢిల్లీ :** అలనాటి ప్రముఖ నటి, సమాజ్‌వాది పార్టీ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు జయాబచ్చన్ మరోసారి సహనం కోల్పోయారు. ఆమెతో సెల్ఫీ దిగేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తిపై జయాబచ్చన్ చిందులు తొక్కారు. అతడిని సీరియస్‌గా పక్కకు తోసేశారు. 'ఏం చేస్తున్నావు నువ్వు..? ఏందిది..?' అంటూ అతడిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశ రాజధాని ఢిల్లీ లోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆవరణలో ఈ ఘటన చోటుచేసుకుంది.ఆ సమయంలో జయాబచ్చన్ పక్కనే ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన పార్టీకి చెందిన నాయకురాలు ప్రియాంక చతుర్వేది ఉన్నారు. జయాబచ్చన్ ఆ వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సమయంలో ప్రియాంకా చతుర్వేది చుట్టూ చూసి ముందుకు వెళ్లడం కనిపించింది. ఆమె వెనుకాలే జయాబచ్చన్ కూడా వెళ్లారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్‌ల నుంచి భిన్న స్పందనలు వినిపిస్తున్నాయి.అయితే పబ్లిక్ ప్రదేశాల్లో ఉన్నప్పుడు జయాబచ్చన్ సహనం కోల్పోవడం ఇదే తొలిసారి కాదు. గతంలో కూడా ఆమె అసహనం వ్యక్తంచేసి వార్తల్లో నిలిచారు.



ఇటీవల ఆపరేషన్ సింధూర్‌పై పార్లమెంట్‌లో చర్చ సందర్భంగా కూడా జయాబచ్చన్ సహనం కోల్పోయారు. జయాబచ్చన్ పక్కనే ఉద్ధవ్ థాకరేతన ప్రసంగానికి అడ్డుతగులుతున్నారని ట్రెజరీ బెంచ్ సభ్యులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ సమయంలో తన పక్కన కూర్చున్న ప్రియాంకా చతుర్వేది వారించేందుకు ప్రయత్నించగా.. 'నన్ను ఆపొద్దు ప్రియాంకా' అంటూ కఠిన స్వరంతో హెచ్చరించారు.గత ఏడాది జూలై-ఆగస్టులో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కడ్ ఆమెను సభకు పరిచయం చేస్తున్న సమయంలో కూడా జయ సహనం కోల్పోయారు. ధన్‌కడ్ ఆమెను జయా అమితాబ్ బచ్చన్ అని సంబోధించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. తాను ప్రముఖ నటినని, తనకు కావాల్సినంత గుర్తింపు ఉన్నదని, అమితాబ్ పేరుతో కలిపి తనను పరిచయం చేయడం నచ్చలేదని అన్నారు.అంతటితో ఆగక 'మీరు నేను ఈ సభలో సహచర సభ్యులం. కాకపోతే మీరు ఛైర్మన్ స్థానంలో కూర్చున్నారు అంతే' అని వ్యాఖ్యానించారు. ఇతర సందర్భాల్లో కూడా చిన్న విషయాలకే సహనం కోల్పోయిన ఘటనలు చాలా ఉన్నాయి. జయాబచ్చన్ తీరుపై నెటిజన్‌లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

# పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క !


పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొననటి ఆపరేషన్ సింధూర్‌తో బుద్ది రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్థాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా దగ్గరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ నెచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తు న్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత స్వాత్ర్య ఉద్యమ చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిషర్ల దమనకాండ కన్నా విభజన వల్ల జరిగిన రక్తపాతమే అధికం. దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారంటే ఆ రక్తపాతం ఎంతగా పారిందో నేటితరం తెలుసుకోవాలి. విభజన గాయాలను అధ్యయనం చేయాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదకన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామ్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యా కాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులూతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూఊశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. లక్షలాది అమాయకులు ఊచకోతలకు గురయ్యారు. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ఆస్తులు లూటీ అయ్యాయి. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్నవేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరువలేని గాయంగా మిగిలింది. అన్నదమ్ముల్లా ఉన్న హిందూముస్లింలను మతం పేరుతో బ్రిటిషర్లు విభజించి పాలించారు. ఇదే మీా దేశం అంటూ గీతగీసి వెళ్లారు. జాతీయోద్యమం కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తుంటే కొందరు రాజకీయనేతలు స్వార్ధ ప్రయోజనాలను ఆశించిన మతతత్వం రాజేసారు. 1937 నాటికి అది మరింత తీవ్రస్థాయి దాల్చింది. జిన్నా ద్విజాతి సిద్దాంతాన్ని ముందుకు తెచ్చాడు. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్ని స్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లాంలోకి మార్చారు. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే... జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకు అతీతంగా అనేకమంది



నాయకులు స్వరాజ్యం కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాకస్థాయికి చేరింది. పోతూ పోతూ బ్రిటీషు వాళు మన దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చటానికి, ఇంకా అనేక కార్చిచ్చులు రగిలించటానికి కారణమైంది. మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగా యి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ - ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీాదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరెవరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు. ప్రజలకు అవసరమూ, ఆమోదమూ లేని దేశ విభజన సృష్టించిన ఇలాంటి విషాద, విచారకర దృశ్యాలెన్నో ఇప్పటికీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఇవన్నీ తెలుసుకోవాలి. దాదాపు 2 శతాబ్దాలు ఏండ్లు భారత్‌ను ఏలిన ఆంగ్లేయులు వెళ్లిపోతూ భారత ఉపఖండంలో పెట్టిన విభజన చిచ్చు నేటికీ దాయాది దేశాల మధ్య రగులుతూనే ఉన్నది. దేశ విభజనతో సుమారు 1.5 కోట్ల మంది పౌరులు నిరాశ్రయులయ్యారు. దాదాపు పది లక్షల మందిని బలితీసుకున్న విభజన గీత నేటికీ రక్తమోడుతూనే ఉన్నది. భారతదేశం నుంచి 60 లక్షల మంది పాకిస్థాన్‌కు తరలిపోతే.. పాకిస్థాన్ నుంచి 40 లక్షల మందికి పైగా భారతదేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో రెండు లక్షల నుంచి 20 లక్షల మంది వరకు మరణిం చారని చరిత్ర చెబుతోంది. చట్టాన్ని అమలు చేసే వారు లేక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. విభజిత పాక్, బంగ్లాలో ఇంకా ఛాందసవాద మతోన్మాదుల విజృంభణ కారణం గా అక్కడి మైనార్టీ హిందువులు విధిలేక మతం మారడ మో, హత్యలకు గురికావడమో జరుగు తూనే ఉంది.

## కాణిపాకం వినాయక బ్రహ్మోత్సవాలు

### ● వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు



**కాణిపాకం,ఆగస్ట్12:** కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ అధికారులు అందరు కలసి వినాయక చవితి రోజున మూల విరాట్‌కు నిర్వహించే అభిషేకం, భక్తుకు స్వామి దర్శనం కల్పించడంపై చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ మహాకుంభాభిషేకాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. 27నుంచి ప్రారంభ మయ్యే బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు కొనసాగనున్నాయి. సామాన్య భక్తులకు పెద్దపీట వేయ నున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. రెండేళ్ల తర్వాత బ్రహ్మోత్స వాలను నిర్వహిస్తున్నందున భక్తుల సంఖ్య పెరగొచ్చని అభిప్రాయపడ్డారు. భక్తులెవరూ ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు పరిసర గ్రామస్తులు సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు జరిగే రోజుల పాటు ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేయనున్నారు. కాణిపాకం విచ్చేసే భక్తులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపనుంది. భక్తులకు బస, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు విజవంతం చేయాలన్నారు.

## మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం

### ● భారత్‌పై యుద్ధం మినహా మరోదారి లేదు ● పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన

**లాహోర్,ఆగస్ట్12:** నరేంద్ర మోదీ సారథ్యంలోని భారత ప్రభుత్వ చర్యలు పాక్‌కు చాలా నష్టం కలిగించాయి. ఈ చర్యలకు మనమంతా ఐకమత్యంగా ఎదురొడ్డి నిలవాలని పాకిస్థాన్‌కు చెందిన మాజీమంత్రి బిలావల్ భుట్టో అన్నారు. అధికారంలో లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఆయన తన పార్టీని అధికారంలోకి తీసుకునిరావాలంటే భారత్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లుగా ఉంది. గతంలో మోడీపైనా విపరీత వ్యాఖ్యలు చేసిన భిలావల్ తాజాగా సింధు జలాల ఒప్పందం నిలుపుదల ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం మినహా పాక్‌కు మరో ప్రత్యామ్నాయం ఉండకపోవచ్చని వార్నింగ్ ఇచ్చారు. పాక్ ప్రజలు యుద్ధానికి సమర్థులంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. 'మేము యుద్ధం ప్రారంభించ లేదు. కానీ, ఆపరేషన్ సిందూర్ లాంటి దాడులు మళ్లీ



చేస్తే పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల (రాష్ట్రాలు) ప్రజలు మీాతో (భారత్) పోరాడేందుకు సిద్ధమే. ఈ యుద్ధంలో భారత్‌కు ఓటమి తప్పదు' అని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడి తరువాత భారత్ పాక్‌పై ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. పాక్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు సింధు నదీ జలాల ఒప్పందం అమలును కూడా నిలిపివేసింది. దీంతో, పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పును సరిదిద్దుకోవాల్సిన పాక్ నేతలు తమ దేశ ప్రజల్లో భారత్‌పై అకారణ ద్వేషం రగిలించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ మునీర్.. అణుబాంబు ప్రయోగిస్తామంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమైపోతుందని హెచ్చరించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ చేపట్టే నిర్మాణాలను కూడా కూల్చేస్తామని అన్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకూ వేచి చూసి ఆపై ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. సింధు జలాలు భారతీయ కుటుంబ ఆస్తి కాదని కామెంట్ చేశారు. ఈ నదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250 మిలియన్‌ల మంది పాకిస్థానీలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. మునీర్ వ్యాఖ్యలకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ బాధ్యతారహిత వ్యాఖ్యలను ప్రపంచం అర్థం చేసుకుందని కామెంట్ చేసింది.


పాక్‌లో అణ్వాయుధాలకు భద్రత లేదని, అక్కడి మిలిటరీ టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యిందని ఈ వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేశాయని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.తాజాఆ బిలావల్ భుట్టో వ్యాఖ్యలుకూడా ప్రజలను రెచ్చగొట్టేందుకే అని అర్థం చేసుకోవచ్చు.

## విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు

### నాటి పాలకుల దృష్టి లోపం

### సమర్ధ నాయకత్వ లోపంతో సమస్యలు


**న్యూఢిల్లీ,ఆగస్ట్12:** బ్రిటిష్ పాలకలు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్త చిచ్చును కూడా నెహ్రూ రాజేశారు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను




రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణించారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళ్తున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారి పోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులుగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్న దంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారం లేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు.

## సమోసా భుజియా ఆ స్నాక్స్ గురించి బుమ్రా ఏమన్నాడంటే

న్యూఢిల్లీ: సమోసా.. భుజియా.. ఈ స్నాక్స్ గురించి తెలియని ఇండియన్స్ ఉండరు. చిన్ననాటి నుంచే ఆ వంటకాలకు ప్రతి ఒక్కరూ అలవాటు పడి ఉంటారు. టీమిండియా బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కూడా ఆ స్నాక్స్ గురించి మాట్లాడారు. స్పోర్ట్‌బైబిల్స్ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన చిన్నతనం నుంచి ఎటువంటి స్నాక్స్ తిన్నాడో చెప్పాడు. భారత్, బ్రిటన్‌కు చెందిన స్నాక్స్‌పై చేసిన వీడియోను ఆ ఛానల్‌లో పోస్టు చేశారు. ఇండియాలో పాపులరైన సమోసా, భుజియా స్నాక్స్‌ను అమితంగా ఇష్టపడుతానని బుమ్రా చెప్పాడు. స్నాక్ వార్స్ అన్న సెగ్మెంట్‌లో ఆ వీడియో సాగింది. బ్రిటన్, ఇండియన్ స్నాక్స్‌ను బుమ్రా ఆ వీడియోలో విశ్లేషించాడు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అయ్యింది. బ్రిటన్‌కు చెందిన స్కాంపీ ఫ్రైస్, ఇండియాకు చెందిన భుజియాను అతను పోల్చాడు. స్కాంపీ ఫ్రైస్ తిన్న అతను బాగున్నాయని చెప్పాడు. ఇక ఇండియన్ స్నాక్ భుజియా చిన్నప్పటి నుంచి తింటున్నట్లు




చెప్పాడు. సోదరి, తాను చిన్ననాటి నుంచి ఆ స్నాక్స్ ప్రిఫర్ చేసినట్లు చెప్పాడు. సమోసా.. ఆనియన్ పఫ్ గురించి కూడా బుమ్రా కామెంట్ చేశాడు. కానీ సమోసాను ఇష్టపడుతున్నట్లు చెప్పాడు. వాల్‌నట్ పచ్చడి.. పకోడీల గురించి కూడా బుమ్రా పోల్చాడు. షిఫ్ అండ్ చిప్స్, చికెన్ బిర్యానీ, ట్విగ్లెట్స్, చక్లి గురించి కూడా బుమ్రా ఆ వీడియలో మాట్లాడాడు.

## ఆసియాకప్ కోసం టీమిండియా సెలక్షన్ జైస్వాల్. సుదర్శన్ ఎంపిక డౌటే

సెప్టెంబర్‌లో జరగనున్న ఆసియాకప్ వన్డే క్రికెట్ టోర్నీ కోసం టీమిం డియా జట్టును ఎంపిక చేయనున్నారు. ఆగస్టు 19 లేదా 20వ తేదీన అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ భారత బృందాన్ని ప్రకటిం చనున్నది. అయితే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్పోర్ట్స్ సైన్స్ ఇచ్చే నివేదిక ఆధారంగా సెలక్షన్ కమిటీ వన్డే జట్టును ప్రకటి స్తుంది. ప్రస్తుతం వన్డే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా బెంగుళూరులోని అకాడమీలోనే బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. టాప్ ఫైవ్ బ్యాటర్ల జాబితాలో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా ఉండే అవకాశాలు ఉన్నాయి. టీ20 ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం అభిషేక్ శర్మ నెంబర్ వన్ పొజిషన్‌లో ఉన్నాడు. గత సీజన్‌లో సంజూ శాంసన్ కూడా ఉత్తమ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. టెస్టుల్లో టాప్ ఫామ్‌లో ఉన్న శుభమన్ గిల్‌ను కూడా పక్కన పెట్టే పరిస్థితి లేదు. అయితే టాప్ ఆర్డర్‌లో మేటి పర్ఫార్మర్లు ఉన్న నేపథ్యంలో.. సెలెక్టర్లకు ఇప్పుడు సమస్యగా మారే అవకాశం ఉన్నది. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ లాంటి బ్యాటర్లకు వన్డే జట్టులో చోటు దొరకడం డౌట్‌గా కనిపిస్తోంది. కేఎల్ రాహుల్ కూడా వన్డేల్లో కీపర్‌గా ప్లేస్ సంపాదించడం కష్టమే. ఎందుకంటే అతను మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే పరిస్థితి లేదు. ఫస్ట్ కీపర్ ఛాయిస్‌లో సంజూ శాంసన్



ఉన్నాడు. ఇక సెకండ్ కీపర్ స్థానంలో జితేశ్ శర్మ, ధ్రువ్ జురెల్ ఉన్నారు. ఆ ఇద్దరు కూడా మంచి ఫామ్‌లో ఉన్నారు. ఆల్‌రౌండర్ పాత్రలో హార్దిక్ పాండ్యా ఫస్ట్ ఛాయిస్‌గా ఉన్నాడు. ఇక ప్రస్తుతం గాయంతో ఉన్న నితీశ్ కుమార్ రెడ్డికి చోటు దక్కకపోవచ్చు. శివం దూబేకు కూడా చోటు దక్కే అవకావం ఉన్నది. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ల జాబితాలో అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ అందుబాటులో ఉన్నారు. స్పీడ్ బౌలర్లలో బుమ్రా, అర్షదీప్ తమ స్థానాలను ఫిక్స్ చేసుకున్నారు. ఇక ప్రసిద్ధ్ కృష్ణ.. హర్షిత్ రాణా మరో స్థానం కోసం పోటీపడనున్నారు. ఆసియా కప్ సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభంకానున్నది.

## క్రీడా బిల్లుకు గ్రీన్ సిగ్నల్ లోక్‌సభ ఆమోదం

**దేశ క్రీడా రంగంలో అతిపెద్ద సంస్కరణ**
**మంత్రి మన్‌సుఖ్ మాండవ్య**
**డోపింగ్ నిరోధక సవరణ బిల్లుకూ ఓకే**

**న్యూఢిల్లీ :** జాతీయ క్రీడా పరిపాలన బిల్లు (ఎన్ఎసజీబీ)ను లోక్‌సభ సోమవారం ఆమోదించింది. స్వాతంత్ర్యం తర్వాత దేశ క్రీడా రంగంలో తీసుకొచ్చిన ఏకైక అతి పెద్ద సంస్కరణగా ఈ బిల్లును కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవ్య అభివర్ణించారు. బిహార్‌లో ఎన్నికల జాబితాలో సవరణలపై ప్రతిపక్షం వ్యక్తంజేస్తున్న నిరసనల మధ్యే క్రీడా బిల్లును సభ ఆమోదించడం గమనార్హం. అలాగే జాతీయ డోపింగ్ నిరోధక (ఎన్ఏడీ) సవరణ బిల్లుకూ లోక్‌సభ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 'స్వాతంత్ర్యం వచ్చాక క్రీడల్లో చేపట్టిన అతి పెద్ద సంస్కరణ ఈ బిల్లు. క్రీడా సమాఖ్యలలో జవాబుదారీతనం, అథ్లెట్లకు న్యాయం చేకూర్చడంతోపాటు ఉత్తమ పరిపాలనను ఈ బిల్లు అందిస్తుంది' అని విపక్ష సభ్యుల నినాదాల మధ్య మాండవ్య ప్రకటించారు. బిహార్ ఎన్నికల జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యాలయం ముట్టడికి వెళ్లిన నేపథ్యంలో.. లోక్‌సభలో క్రీడా బిల్లు ఆమోదం సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతలెవరూ లేరు. అయితే తర్వాత ఇద్దరు విపక్ష ఎంపీలు బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ తమ మద్దతు తెలిపారు. నిరసన కార్యక్రమం తర్వాత సభలో ప్రవేశించిన విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. ఈ గందరగోళ పరిస్థితుల మధ్యనే 'వాయిస్ ఓటు'తో క్రీడా బిల్లును సభ ఆమోదించింది. అంతకుముందు.. క్రీడలపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ దిగ్విజయ్ సింగ్ మాట్లాడుతూ క్రీడా పరిపాలన




బిల్లును పార్లమెంటరీ ప్యానెల్‌కు పంపాలని లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లాను కోరారు. ఈ బిల్లును ప్యానెల్ కూలంకషంగా పరిశీలించడంతోపాటు చర్చించిన అనంతరమే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని అభిప్రాయపడ్డారు. అయితే దేశ క్రీడా రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతోపాటు 2036 ఒలింపిక్స్ నిర్వహణకు ప్రయత్నిస్తున్న తరుణంలో ప్రపంచ స్థాయి క్రీడా సంస్కృతిని ప్రవేశపెట్టేందుకు ఈ రెండు బిల్లులు ఎంతో కీలకమైనవని మాండవ్య చెప్పారు. 'దేశ క్రీడా రంగంలో సంస్కరణలకోసం 1975 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 1985లో మేం తొలి ముసాయిదా బిల్లు ప్రవేశపెట్టాం. కానీ వ్యక్తిగత లబ్ధికోసం క్రీడలను కూడా రాజకీయం చేశారు. ఈ బిల్లును ముందుకు తెచ్చేందుకు గతంలో క్రీడా మంత్రులు ప్రయత్నించారు. కానీ సఫలం కాలేకపోయారు' అని మాండవ్య వివరించారు. బిల్లులోని ముఖ్యాంశాలు..సివిల్ కోర్టు అధికారాలతో నేషనల్ స్పోర్ట్స్ ట్రైబ్యునల్ (ఎన్ఎసటీ) ఏర్పాటు చేస్తారు. నేషనల్ స్పోర్ట్స్ బోర్డు (ఎన్ఎసబీ) ఏర్పాటు కానుంది. ఎన్నికలు నిర్వహించని జాతీయ క్రీడా సమాఖ్యల గుర్తింపును రద్దు చేసే అధికారాన్ని ఎన్ఎసబీ కలిగి ఉంటుంది. నేషనల్ స్పోర్ట్స్ ఎలక్షన్ ప్యానెల్ ఏర్పాటు కానుంది. బీసీసీఐ మినహా గుర్తింపు పొందిన అన్ని క్రీడా సమాఖ్యలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి రానున్నాయి. ఐఓసీతో నిరంతర చర్చలు2036 ఒలింపిక్స్ నిర్వహణ బిడ్డింగ్‌కు సంబంధించి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) 'ఫ్యూచర్ హోస్ట్ కమిటీ'తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్టు మంత్రి మాండవ్య తెలిపారు. ఆప్ సభ్యుడు గుర్మీత్‌సింగ్ లోక్‌సభలో సోమవారం అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

## ఆసియా కప్ 2025 టీ20లో శుభ్‌మాన్ గిల్ రీఎంట్రీ



ఆసియా కప్ 2025టీ20 టోర్నీ దగ్గర పడుతోంది. ఈ నేపథ్యంలో టీమిండియాలో ఎవరు రాణిస్తారు? ఎవరు కొత్తగా ఎంట్రీ ఇస్తారనే టాక్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. ఈ క్రమంలోనే యంగ్ స్టార్ శుభ్‌మాన్ గిల్ గురించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ వచ్చింది. గిల్ ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో కెప్టెన్‌గా అద్భుతమైన ప్రదర్శన చేశాడు. ఈ ప్రారంభం తర్వాత, అతని కెప్టెన్సీ, అలాగే బ్యాటింగ్‌కి మరింత ఛాన్స్ వచ్చింది. దీంతో రేపటి ఆసియా కప్ 2025లో గిల్, టీ20లో వైస్-కెప్టెన్‌గా ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఏడాది సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌గా ఉంటాడని భావిస్తున్నందున, గిల్ అతని వైస్ కెప్టెన్?గా ఉంటాడని భావిస్తున్నారు. టీమ్ ఎంపికలు, ప్లేయర్ల ఫిట్‌నెస్, ఫామ్‌ను బట్టి అతనికి చోటు దక్కుతుందో లేదో నిర్ణయించబడుతుంది. హార్దిక్ ఉంటే, టీమ్ బాలన్స్ అవుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే అతను బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ సత్తా చాటగలడు. కానీ ఈసారి యువ ఆటగాళ్లు ఎక్కువగా దృష్టిలో ఉన్నారు కాబట్టి, అతని స్థానం విషయంలో పోటీ తీవ్రంగా ఉంటుందని క్రీడా వర్గాలు అంటున్నాయి. ఈ నేపథ్యంలో సెలక్షన్ టీమ్ అతని గురించి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి.

## అమెరికా-చైనా మధ్య ట్రేడ్ డీల్‌కు మరో 90 రోజులు విరామం

రష్యా చమురు కొనుగోలును కారణంగా చూపి భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీస్థాయిలో ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. న్యూఢిల్లీపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించారు. ప్రస్తుతం 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఆగస్టు 27 నుంచి మిగతా 25 శాతం టారిఫ్ అమలులోకి రానుంది. అయితే, రష్యా చమురు కొనుగోలు చేస్తున్న చైనా విషయంలో మాత్రం ట్రంప్ భిన్నవైఖరితో ముందుకెళ్తున్నారు. డ్రాగన్‌పై ఎలాంటి టారిఫ్‌లు బాదడం లేదు. తొలుత చైనాపై భారీగా టారిఫ్‌ల బాంబ్ పేల్చిన ట్రంప్.. ఆ తర్వాత వెనక్కి తగ్గారు. ఇప్పుడు చైనాతో వాణిజ్య ఒప్పందానికి మరో 90 రోజుల విరామం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. వాణిజ్య ఒప్పందంచర్చల గడువును పొడిగించినట్లు చైనా కూడా తన అధికారిక మీడియాలో పేర్కొంది. రెండు దేశాలూ ఇటీవలే పోటాపోటీగా సుంకాలు విధించుకున్న విషయం తెలిసిందే. చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై 145 శాతం టారిఫ్‌లు విధించనున్నట్లు ట్రంప్ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రకటించారు. ఇక చైనా సైతం అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ ఏడాది మేలో అమెరికా, చైనా మధ్య కీలక ట్రేడ్ డీల్ కుదిరింది. ఇరుదేశాలు సుంకాలను భారీగా



తగ్గించేందుకు ఓ అంగీకారానికి వచ్చాయి. ఈ ఒప్పందం ప్రకారం.. అమెరికా దిగుమతులపై చైనా సుంకాలను 125 నుంచి 10 శాతానికి తగ్గించింది. మరోవైపు చైనా దిగుమతులపై అమెరికా సుంకాలను 145 నుంచి 30 శాతానికి తగ్గించింది. ఈ తగ్గింపు 90 రోజులు మాత్రమే అమల్లో ఉండేలా దిగుమతయ్యే వస్తువులపై ఇరు దేశాలూ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆ ఒప్పందం మంగళవారం అర్ధరాత్రితో ముగియనుంది. దీంతో ట్రంప్ తాజాగా డ్రాగన్‌తో వాణిజ్య ఒప్పందానికి మరో 90 రోజుల విరామం ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. దిగుమతయ్యే మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనాపై ప్రతీకార సుంకాలు విధించాలా? వద్దా? అనే అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్? పేర్కొన్నారు. ఎందుకంటే, రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంతో సంబంధం లేని, అనేక అంశాలు అమెరికా-చైనా సంబంధాలను ప్రభావితం చేస్తాయని ఆయన అన్నారు.

## బంగారం దిగుమతులపై సుంకాలు ఉండవు ట్రంప్ కీలక ప్రకటన

రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. రష్యా చమురు కొనుగోలు కారణంతో న్యూఢిల్లీపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఆగస్టు 27 నుంచి మిగతా 25 శాతం టారిఫ్ అమలులోకి రానుంది. అయితే, ట్రంప్ నిర్ణయంతో దిగుమతి చేసుకునే బంగారు కడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయంపై సందిగ్ధత నెలకొంది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. 'బంగారం' లాంటి వార్త చెప్పారు. బంగారం దిగుమతులపై అదనపు సుంకాలు ఉండవని స్పష్టం చేశారు. ఒక కేజీతోపాటు 100 ఔన్సుల (2.8 కిలోల) బంగారు కడ్డీలు సుంకాల పరిధిలోకి వస్తాయని అమెరికా కస్టమ్స్ అధికార వర్గాలు ఇటీవలే పేర్కొన్న విషయం తెలిసిందే. ఈమేరకు జులై 31న ఓ ప్రకటన విడుదల చేశారు. అదే సమయంలో గోల్డ్ బార్‌లపై సుంకాల




విధింపుపై ట్రంప్ క్లారిటీ ఇస్తూ త్వరలోనే ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేస్తారని వైట్‌హౌస్ అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ విషయంలో గందరగోళం నెలకొంది. ఇదే సమయంలో పసిడి ధరలు కూడా అమాంతం పెరిగాయి. దీంతో ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు బంగారంపై సుంకాలు విధించబోమంటూ ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. 'బంగారంపై సుంకాలు ఉండవు' అని రాసుకొచ్చారు.

## సింగరేణి భూగర్భ గనుల్లో భారీ నష్టాలు

**– ఆరేండ్లలో రూ. 2,611 కోట్ల నష్టం**

**గోదావరిఖని, :** భూగర్భ గనులతో సింగరేణి సతమతమవుతున్నది. ఈ గనుల్లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధ్యంకాకపోవడంతో ప్రతీయేటా వందల కోట్ల నష్టాలను చవిచూస్తున్నది. సోమవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం రామగుండం డివిజన్-1 పరిధిలోని అండర్‌గ్రౌండ్ గనులు గడిచిన ఆరు సంవత్సరాలుగా నష్టాలనే నమోదు చేసుకుంటున్నది. ఆర్జీ-1 డివిజన్‌లోని మూడు అండర్‌గ్రౌండ్ గనుల్లో రూ.2611.12 కోట్ల నష్టాల పాలు కావడంపై ఆందోళన వ్యక్తమవుతున్నది. ఆర్జీ-1 డివిజన్‌లో అత్యంత ఆధునిక పద్ధతిలో బొగ్గు వెలికి తీసే జీడీకే-11గనిలో గడిచిన ఆరేండ్లలో రూ.1,066.99 కోట్ల నష్టం సమకూరింది. 2019-20 నుంచి ఏ ఒక్క ఏడాది కూడా లాభాలు ఆర్జించిన పాపాన పోలేదు. 2019-20లో రూ.128 కోట్లు, 2020-21లో రూ. 181.50 కోట్లు, 2024-25లో రూ.143.59 కోట్లు నష్టాలు చవి చూసింది. జీడీకే 2, 2ఏ గనిలో ఆరేండ్లలో రూ.906.13 కోట్ల నష్టాలు వాటిల్లినట్లు అధికార వర్గాలు



పేర్కొన్నాయి. 2019-20లో రూ.136 కోట్లు, 2023-24లో రూ.174 కోట్లు, 2024-25లో రూ.155.76 కోట్ల నష్టాలు వచ్చాయి. ఈ గనిలో 2019-20లో రూ.70 కోట్లు, 2020-21లో రూ.90 కోట్లు, 2021-22లో రూ.99 కోట్లు, 2022-23లో రూ.125 కోట్లు, 2023-24లో రూ.140 కోట్లు, 2024-25లో రూ.109 కోట్లు ఇలా మొత్తం ఆరేండ్లలో రూ.638 కోట్ల నష్టాలు చవి చూసినట్లు తాజాగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. భారీ నష్టాలపాలవుతున్న అండర్‌గ్రౌండ్ గనుల్లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి సింగరేణి యాజమాన్యం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఓసీపీ గనుల్లో భారీ లాభాలు ఆర్జిస్తున్న సింగరేణి అండర్‌గ్రౌండ్‌లో నష్టాలను భరిస్తున్నది.

## కనీస నిల్వ నిర్ణయం బ్యాంకుల ఇష్టం



**ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా**

**గౌజారియా (గుజరాత్):** బ్యాంకులకు పొదుపు ఖాతాల కనీస నగదు నిల్వ పరిమితిని నిర్ణయించే స్వేచ్ఛ ఉందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఇది ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో రెండో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకింగ్ సంస్థ ఐసీఐసీఐ బ్యాంక్ తన పొదుపు ఖాతాల కనీస నిల్వ పరిమితిని 10,000 నుంచి ఏకంగా రూ.50,000కు పెంచడం చర్చనీయాంశమై ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గుజరాత్‌లోని గౌజారియా గ్రామ పంచాయతీలో సోమవారం నిర్వహించిన ఓ ఆర్థిక సమ్మిళిత కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మల్హోత్రాను మీడియా వర్గాలు ఇదే విషయంపై ప్రశ్నించాయి. "పొదుపు ఖాతాల కనీస నిల్వ పరిమితిపై నిర్ణయాన్ని ఆర్‌బీఐ ఆయా బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు కనీస నిల్వను రూ.10,000గా నిర్ణయించగా.. మరికొన్ని రూ.2,000కు పరిమితం చేశాయి. ఈ మధ్యనే కొన్ని బ్యాంకులు పరిమితిని పూర్తిగా ఎత్తివేశాయి. ఇది ఆర్‌బీఐ నియంత్రణలో లేని అంశ" మని మల్హోత్రా సమాధానమిచ్చారు. ఆర్థిక శాఖకు లేఖ రాసిన బీబీడీబీఎం: ఐసీఐసీఐ బ్యాంక్ తాజా నిర్ణయాన్ని బ్యాంక్ బచావో దేశ్ విషయంలో జోక్యం చేసుకోవాలంటూ కేంద్ర ఆర్థిక శాఖకు ఈ సంస్థ లేఖ కూడా రాసింది. ఈ అన్యాయమైన, తిరోగమన నిర్ణయం బ్యాంకింగ్ సేవల సమ్మిళితం, వృద్ధి లక్ష్యాలకు విఘాతమని లేఖలో పేర్కొంది. ప్రభుత్వ బ్యాంకుల్లో కనీస నిల్వ పరిమితి ఎత్తివేత: ఎస్‌బీఐ సహా పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎసబీ)..

# ఇప్పుడు ఇదో కొత్త ట్రెండా కూలీ తమిళ ఈవెంట్‌ని తెలుగులోకి అనువాదం చేసి ప్రసారం



సినిమాలకి ప్రమోషన్స్ కీలకంగా మారుతున్నాయి. జనాల్లోకి వీలైనంత మేరకు తీసుకెళ్లాలని చిత్ర నిర్మాతలు కొత్తగా ప్రమోషన్స్ చేస్తూ అందరు ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు. ఒకప్పుడు సినిమా రిలీజ్ ముందు ఆడియో వేడుకలు గ్రాండ్ గా జరుగుతుండేవి. ఆ తరువాత అవి "ప్రీ-రిలీజ్ ఈవెంట్స్"గా మారాయి. అయితే తమిళ ఇండస్ట్రీలో మాత్రం ఇప్పటికీ ఆడియో ఫంక్షన్స్‌కు ప్రాధాన్యం ఉంది. తాజాగా రజనీకాంత్ నటిస్తున్న కూలీ సినిమా కోసం చేసిన ఈవెంట్ కూడా అందుకు ఉదాహరణే. అయితే దీన్ని కేవలం ఆడియో ఈవెంట్‌గా కాకుండా, కూలీ అన్‌లీష్డ్ అనే పేరుతో మరింత విభిన్నంగా నిర్వహించారు. ఈ వేడుకను సన్ పిక్చర్స్ నిర్మాణ సంస్థ ప్రత్యేకంగా నిర్వహించింది. అయితే ఈ ఈవెంట్‌కు యూట్యూబ్ లైవ్ లేకుండా, వేరే మీడియా ఛానెళ్లకు కూడా ఫీడ్ ఇవ్వకుండా, తమ సొంత ఛానెల్ అయినలో మాత్రమే ఎక్స్‌క్లూజివ్‌గా ప్రసారం చేశారు. ఇప్పుడు ఈ ఈవెంట్‌ను తెలుగులో కూడా ప్రసారం చేయబోతున్నారు! ఆగస్టు 15న రాత్రి 9:30కి, సన్ నెట్‌వర్క్‌లో భాగమైన లో ఈ ఈవెంట్‌ను ప్రత్యేకంగా తెలుగు ప్రేక్షకులకు చూపించబోతున్నారు. సాధారణంగా తమిళ సినిమాలకు తెలుగు ప్రెస్ మీట్లు, చిన్న చిన్న ప్రమోషన్లు జరుగుతుంటాయి. కానీ చెన్నైలో జరిగిన ఒక తమిళ ఈవెంట్‌ను తెలుగులోనూ ప్రసారం చేయడం మాత్రం ఎంతో ప్రత్యేకం. ఈ తరహాలో జరగడం ఇదే తొలిసారి కావచ్చన్న అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి. అదీ కాకుండా, ఈ ఈవెంట్‌లో మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ తమిళంలో పెర్ఫామ్ చేసిన పాటల బదులు కూలీ తెలుగు సాంగ్స్ వినిపించనున్నారు. అలాగే స్పీచులకు కూడా తెలుగు వాయిస్ ఓవర్ చేయడం ద్వారా, తెలుగు ప్రేక్షకుడికి ఒక సొంత ఈవెంట్ అనిపించేలా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటిదాకా తమిళ సినిమాలను మాత్రమే తెలుగులో డబ్ చేస్తూ చూశాం. సాధారణంగా తమిళ సినిమాలకుకానీ ఇప్పుడు ఈవెంట్లను కూడా అనువదించడం చూసి ఈ రోజుల్లో ప్రమోషన్ల రేంజ్ ఇంత మారిందా? అని నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా కూలీ సినిమాకు తెలుగు మార్కెట్‌లో టీం ఎంతగా ప్రాధాన్యం ఇస్తోందో స్పష్టంగా అర్థమవుతుంది. అయితే కొంతమంది అభిప్రాయం ప్రకారం రజినీకాంత్‌ని హైదరాబాదుకు తీసుకు వచ్చి ఒక ప్రత్యేక ప్రెస్ మీట్ చేసి ఉంటే ఇంకా బాగుండేది అని చెబుతున్నారు. మొత్తానికి, రజినీకాంత్ సినిమాలకు తెలుగులో ఎప్పుడూ ఓ క్రేజ్ ఉంటుందనేది తెలిసిందే. పైగా ఈసారి దర్శకుడు లోకేష్ కనకరాజ్, విలన్‌గా నాగ్, ఉపేంద్ర కూడా ఉన్న నేపథ్యంలో కూలీపై చాలా ఆసక్తి నెలకొంది. మరోవైపు ఆగస్టు 14న వార్ 2తో పాటు కూలీ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండటంతో, బాక్సాఫీస్ దగ్గర పోటీ ఓ రేంజ్‌లో ఉండనుందని అంటున్నారు.

# స్టార్ హీరోలు, హీరోయిన్స్ లేరు 5 కోట్లతో తీస్తే 80 కోట్లకు పైగా కలెక్షన్లు



స్టార్ హీరో, హీరోయిన్స్ లేరు.. వీఎఫ్ఎక్స్, స్పెషల్ సాంగులు, యాక్షన్ సీక్వెన్సులు గట్రా కూడా ఏమీ లేవు. పెద్దగా ప్రమోషన్స్ కూడా చేయలేదు. అయితేనేం కంటెంట్ తో బాక్సాఫీస్ ను షేక్ చేసిందీ సినిమా. అతి తక్కువ బడ్జెట్ తో తెరకెక్కి నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. ఇప్పటికీ ఈ సినిమా థియేటర్లలో హౌస్ ఫుల్ కలెక్షన్లను రాబడుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ సినిమా పేరే వినిపిస్తోంది. ఏ వెబ్ సైట్ చూసినా ఈ మూవీ వార్తలే కనిపిస్తున్నాయి. పాన్ ఇండియా ట్రెండ్ కొనసాగుతోన్న నేటి పరిస్థితుల్లో కంటెంటే కింగ్ అని మరోసారి నిరూపించిన ఆ సినిమా కోసం ఓటీటీ ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. త్వరలోనే వీరి కోరిక నెరవేరనుంది. ఈ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మరికొన్నిరోజుల్లో డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ మీదకు రానుంది. ఇంతకు ఆ సినిమా ఏదనుకుంటున్నారా? కన్నడ లేటెస్ట్ కామెడీ హారర్ మూవీ సు ఫ్రమ్ సో.జూలై 25 న కన్నడలో థియేటర్లలో రిలీజ్ అయిన సు ఫ్రమ్ సో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. కేవలం రూ. 5 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ మూవీ ఇప్పటివరకు రూ. 80 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించిందని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. దర్శకుడు రాజ్ బి శెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహించడంతో పాటు ఓ కీలక పాత్రలో మెరిశాడు. ఇటీవలే తెలుగులోనూ ఈ మూవీ రిలీజ్ కాగా ఇక్కడకూడా ఓ మోస్తరు వసూళ్లు రాబడుతోంది

# సినీ కెరీర్‌ను గుర్తు చేసుకుంటూ ఎమోషనల్ అయిన స్టార్ హీరో



రాశి కన్నా వాసి గొప్పదని నమ్మే స్టార్ హీరో అజిత్. కోలీవుడ్ నెంబర్ వన్ రేసులో ఉన్నా... హరి బరీగా సినిమాలు చేయకుండా... చాలా సెలెక్టివ్‌గా ఉంటారు ఈ స్టార్ హీరో. రీసెంట్ టైమ్స్‌లో అజిత్ మరింత స్పీడు తగ్గించారు. సినిమాతో పాటు రేసింగ్ మీద కూడా కాన్సన్‌ట్రేట్ చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో తన సిల్వర్ స్క్రీన్ జర్నీని గుర్తు చేసుకున్నారు అజిత్.సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చి 33 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఓ ఎమోషనల్ నోట్ రిలీజ్ చేశారు అజిత్. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ జర్నీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని, అయితే ప్రతీ సారి అభిమానుల ప్రేమ తనను నిలబెట్టిందన్నారు.తన రేసింగ్ జర్నీ గురించి కూడా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు అజిత్. 'అక్కడ కూడా ఎన్నో ఎదురుదెబ్బలు తగిలాయి. యాక్సిడెంట్స్ అయ్యాయి. నేను ఎదగకుండా అడ్డుకునేందుకు కుట్రలు కూడా చేశారు. ఎన్ని అవమానాలు ఎదురైనా ఇప్పుడు రేసింగ్‌లోనూ పతకాలు సాధించే స్థాయికి వచ్చాను' అంటూ ట్రాక్ మీద పడుతున్న కష్టాన్ని గుర్తు చేసుకున్నారు.తన రేసింగ్ జర్నీ గురించి కూడా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు అజిత్. 'అక్కడ కూడా ఎన్నో ఎదురుదెబ్బలు తగిలాయి. యాక్సిడెంట్స్ అయ్యాయి. నేను ఎదగకుండా అడ్డుకునేందుకు కుట్రలు కూడా చేశారు. ఎన్ని అవమానాలు ఎదురైనా ఇప్పుడు రేసింగ్‌లోనూ పతకాలు సాధించే స్థాయికి వచ్చాను' అంటూ ట్రాక్ మీద పడుతున్న కష్టాన్ని గుర్తు చేసుకున్నారు.ఇటీవల గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో ఆడియన్స్ ముందుకు వచ్చిన అజిత్ ఆ తరువాత చేయబోయే సినిమాను ఇంత వరకు ప్రకటించలేదు.

# తమిళనాడులో రూ.183 తెలంగాణలో రూ.453

## డబ్బింగ్ సినిమాలకు టికెట్ రేట్లు పెంచి అడ్డంగా దోచుకుంటున్న నిర్మాతలు



మరో రెండు రోజుల్లో బాక్సాఫీస్ వద్ద రెండు పెద్ద సినిమాలు సందడి చేయబోతున్న విషయం తెలిసిందే. రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న కూలీ సినిమాతో పాటు హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో రాబోతున్న వార్ 2 చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అయితే ఈ రెండు డబ్బింగ్ సినిమాలకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ రేట్లు పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. కూలీ సినిమాకు తమిళనాడులో అత్యధిక టికెట్ ధర రూ.190 రూపాయలు ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో వచ్చేసరికి ఆ ధర దాదాపు రూ.450 నుంచి రూ.500 వరకు వెళుతుందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హిందీ నుంచి వస్తున్న డబ్బింగ్ చిత్రం వార్ 2 కి కూడా హిందీలో రూ.250 టికెట్ రేట్లు ఉండగా.. తెలంగాణలో రూ.400 వరకు ఉండబోతుందని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇవే రేట్లు కొనసాగితే.. భవిష్యత్తులో ప్రేక్షకులు థియేటర్లకి రావడం మానేసి.. ఓటీటీ లేదా.. పైరసీ వెబ్‌సైట్‌లకు అలవాటుపడతారని విశ్లేశకులు భావిస్తున్నారు.

# టాలీవుడ్‌లో అందరికంటే చిన్న హీరోయిన్ ఈ అమ్మడే



టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. కొంతమంది తమ అందం అభినయంతో ఆకట్టుకుంటుంటే మరికొంతమంది కేవలం గ్లామర్ తోనే ప్రేక్షకులను కవ్విస్తున్నారు. ఇంకొంతమంది నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు కొందరు. అయితే ఈ మధ్యకాలంలో చాలా మంది హీరోయిన్స్ చిన్న ఏజ్ లోనే సినిమాల్లోకి వస్తున్నారు. చిన్న వయసులోనే హీరోయిన్స్ గా మారిన వారు చాలా మంది ఉన్నారు. అయితే టాలీవుడ్ అందరికంటే చిన్న వయసున్న హీరోయిన్ ఎవరో తెలుసా.? కృతిశెట్టి , శ్రీలీల కాదు. ఈ ఇద్దరి కంటే చిన్న హీరోయిన్ టాలీవుడ్ లో ఉంది. ఆమె తన అందంతో పాటు నటనతోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.ఇదికూడా చదవండి : ఏం పార్థు నన్నే మర్చిపోయావా..? నేను నీ పద్దుని.. ఎంత మారిపోయింది ఈ చిన్నది.. టాలీవుడ్ చాలా మంది హీరోయిన్స్ ఓవర్ నైట్ లో క్రేజ్ తెచ్చుకుంటున్నారు. అలాంటివారిలో ఆ బ్యూటీ ఒకరు. ఆమె అందరికంటే చిన్న ఏజ్ ఉన్న హీరోయిన్ ఆమె. టాలీవుడ్ లో యంగ్ హీరోయిన్ అంటే ముందు గుర్తొచ్చేది కృతిశెట్టినే .. చిన్న వయసులోనే ఈ అమ్మడు ఇండస్ట్రీలోకి వచ్చింది. ఉప్పెన సినిమాతో హీరోయిన్‌గా మారిన ఈ అమ్మడు వయసు ఇప్పుడు 20 ఏళ్లు. అలాగే కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన కుర్రాడి శ్రీలీల ఏజ్ కూడా తక్కువే.. పెళ్ళిసందడి సినిమాతో పరిచయమైనా ఈ బ్యూటీ వయసు 23. ఈ ఇద్దరి కంటే ఓ హీరోయిన్ చిన్నది.ఆమె ఎవరంటే రీసెంట్ డేస్ లో ప్రేక్షకులను మెప్పించిన సినిమాల్లో మ్యాడ్ సినిమా ఒకటి. సంతోష్ శోభన్, నార్నె నితిన్, రామ్ నితిన్, ప్రధానపాత్రల్లో నటించిన మ్యాడ్ సినిమాలో నటించింది అననతిక. మ్యాడ్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయం. చిన్నది ఈ సినిమాలో తన నటనతో అందంతో ఆకట్టుకుంది. అలాగే రజినీకాంత్ నటించిన లాల్ సలామ్ అనే సినిమాలోనూ నటించింది. ఇటీవలే ఎనిమిది వసంతాలు అనే సినిమాలో మెరిసింది. ఈ సినిమాకు మంచి టాక్ వచ్చింది. ఈ చిన్నదాని ఏజ్ కేవలం 19ఏళ్లు మాత్రమే. ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్ లో వరుసగా అవాకాశాలు అందుకుంటుంది.

# 'కేరాఫ్ కంచరపాలెం' దర్శకుడి కొత్త సినిమా టైటిల్ ఇదే



కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్ ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమీందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా అతడి చుట్టు చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించి

# నారా రోహిత్ 'సుందరకాండ' ట్రైలర్




యువ కథానాయకుడు నారా రోహిత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సుందర కాండ' . ఈ సినిమాకు వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి విజయ్ కుమార్, వ్రితి వాఘని హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న వినాయక చవితి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మిడిల్ ఏజ్‌కి వచ్చి యువకుడికి పెళ్లి కష్టాలంటే ఎలా ఉంటాయో చూపించారు మేకర్స్. ఉన్న ఈ ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala
(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794